పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

12 YEARS PEN POWER JOURNEY 2014 - 2026 ప్రశ్నించడం మన హక్కు

విశాఖపట్నం | హైదరాబాద్ | ఉభయ గోదావరి | ఎన్. టి. ఆర్ | గుంటూరు | ప్రకాశం | నెల్లూరు | తిరుపతి | చిత్తూరు | కడప

సంపుటి : 13 సంచిక : 56 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు (ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం శుక్రవారం 30 అక్టోబర్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :13 ISSUE :56 PAGES :8 EDITOR : G. A. RAO (ANAND GANTYADA) PUBLISHED : VISAKHAPATNAM FRI 30 OCTOBER 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

అర్నబ్ తుపాను అనంతర చర్యలు.. రంగంలోకి దిగిన పవన్ కల్యాణ్!

- అర్నబ్ తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనుల వేగవంతం
- అంటువ్యాధుల నివారణకు పవన్ కల్యాణ్ ఆదేశాలు
- 9 జిల్లాల నుంచి 475 మంది సిబ్బందితో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాలు

పెన్ పవర్ డెస్క్:అర్నబ్ తుపాను ప్రభావిత ప్రాంతాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా తక్షణ చర్యలు చేపట్టాలని ఉప ముఖ్య మంత్రి పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య పనులను వేగవంతం చేయాలని, ప్రజారోగ్యం విషయంలో ఎలాంటి ఆపద తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ప్రభావిత ప్రాంతాల్లో సాధారణ పరిస్థితులు త్వరగా నెలకొనేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రజారోగ్య పరిరక్షణకు అవసరమైన అన్ని చర్యలను వేగంగా అమలు చేయాలని ఆయన సూచించారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు 9 జిల్లాల నుంచి మొత్తం 475 మంది సిబ్బందితో

- మిగతా 2లో

తుపాను బాధితులకు అండగా నిలవండి

పార్టీ శ్రేణులకు జగన్ పిలుపు

- ప్రభుత్వ సహాయక చర్యలు పూర్తిగా విఫలమయ్యాయని జగన్ విమర్శ
- టీడీపీ నేతలు బియ్యం మాఫియాను ప్రోత్సహిస్తున్నారని ఆరోపణ
- సోనా మసూరి బియ్యం ధర కేజీ రూ.90 దాటిందని వ్యాఖ్య

పెన్ పవర్ డెస్క్:అర్నబ్ తుపాను బాధిత ప్రాంతాల్లో ప్రజలకు అండగా నిలవాలని వైసీపీ అధినేత జగన్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో సహాయక చర్యలు విఫలమయ్యాయని విమర్శించారు.

- మిగతా 2లో

- పొత్తు ధర్మాన్ని తప్పనిసరిగా పాటించాల్సిందేనని సీఎం చంద్రబాబు స్పష్టీకరణ
- ఎన్డీఏ రెబెల్ అభ్యర్థులను తక్షణమే సస్పెండ్ చేయాలని ఆదేశం
- అభ్యర్థులను కాకుండా ఎన్డీఏను చూసి ఓటేయాలని ప్రజలకు విజ్ఞప్తి

పొత్తు ధర్మాన్ని ఎలాంటి పునరాలోచన లేకుండా పాటించాల్సిందేనని, ఎన్డీఏ కూటమికి వ్యతిరేకంగా పోటీ చేస్తున్న రెబల్ అభ్యర్థులను తక్షణమే పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈరోజు జరిగిన ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశంలో ఈ అంశంపై విస్తృతంగా చర్చించారు.

పెన్ పవర్ డెస్క్:ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... తాను, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ కలిసి ఎంతో శ్రమించి సీట్ల సర్దుబాటు పూర్తి చేశామని తెలిపారు. ప్రజలు, కార్యకర్తలు, నేతలకు దీనిపై సానుకూల సందేశం పంపామని, కాబట్టి ఓటర్లు అభ్యర్థులను కాకుండా ఎన్డీఏ కూటమిని చూసి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. గత రెండున్నరేళ్లుగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజల నుంచి మంచి మద్దతు లభిస్తోందని ఆయన పేర్కొన్నారు.
ఈ చర్చలో జోక్యం చేసుకున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ముగ్గురు నేతలు కలిసికట్టుగా తీసుకున్న నిర్ణయంపై ప్రజలు, కార్యకర్తల నుంచి సానుకూల స్పందన వచ్చిందని అన్నారు. మంత్రులు కేవలం తమ నియోజకవర్గాలపైనే కాకుండా, వారికి ఇన్‌ఛార్జ్‌గా ఉన్న జిల్లాల బాధ్యతలను
కూడా తీసుకోవాలని సీఎం ఆదేశించారు. ఎన్డీఏ అభ్యర్థుల గెలుపు బాధ్యత మంత్రులదేనని తేల్చిచెప్పారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల తర్వాత పంచాయతీ, సొసైటీ ఎన్నికలు వస్తాయని, వాటికి ఇప్పటినుంచే సిద్ధం కావాలని సూచించారు. ఈ ఎన్నికల్లో ఏవైనా వివాదాలు తలెత్తితే వెంటనే పరిష్కరించాలని, ఆ తర్వాత ఎవరినీ ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

- మిగతా 2లో

కొందరు తుపాను హెచ్చరికలను ఎగతాళి చేశారు.. తర్వాత వాస్తవం తెలుసుకున్నారు: సీఎం చంద్రబాబు

- అర్నబ్ తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు ఏరియల్ సర్వే
- బాధితులను అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా
- రెండు రోజుల్లో 100% విద్యుత్ పునరుద్ధరణే లక్ష్యమని ప్రకటన
- రూ.4600 కోట్ల ప్రాథమిక నష్టం జరిగిందని కేంద్రానికి నివేదిక
- నష్టపోయిన రైతులకు పరిహారం, పునరావాస శిబిరాల నుంచి వెళ్లేవారికి ప్రత్యేక ప్యాకేజీ

కూటమి ప్రభుత్వానికి ఓటమి భయం పట్టుకుంది

- నగరి చైర్మన్ పీఠాన్ని కుట్రతో ఏకగ్రీవం చేసుకున్నారన్న రోజా
- చైర్మన్ ఏకగ్రీవంపై హైకోర్టులో పిటిషన్ వేశామని వెల్లడి
- టీడీపీకి తొత్తుగా మున్సిపల్ కమిషనర్ వ్యవహరించారని ఆరోపణ

పెన్ పవర్ డెస్క్:కూటమి ప్రభుత్వానికి ఓటమి భయం పట్టుకుందని, అందుకే వారు కుట్ర రాజకీయాలకు పాల్పడుతున్నారని మాజీ మంత్రి, వైసీపీ నాయకురాలు రోజా తీవ్రంగా విమర్శించారు. నగరి మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె బైక్ ర్యాలీ, ఓపెన్

- మిగతా 2లో

అమెరికా ఒప్పందంతో భారత్‌కు లాభదాయకమే..

ఒక్క ప్రయోజనం కూడా దెబ్బతినదు: పీయూష్ గోయల్

- అమెరికా వాణిజ్య ఒప్పందంతో రైతులకు నష్టం జరగదన్న కేంద్ర మంత్రి
- రైతుల ప్రయోజనాల విషయంలో ఎలాంటి రాజీ పడలేదని స్పష్టీకరణ
- అమెరికా వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులపై రైతు సంఘాల ఆందోళన
- ఈ ఒప్పందంతో భారత్‌కే ఎక్కువ ప్రయోజనమని గోయల్ వ్యాఖ్య
- సుంకాల తగ్గింపుపై త్వరలో వెలువడనున్న పూర్తి వివరాలు

- మిగతా 2లో

పార్లమెంట్ రద్దు చేసి బ్యాలెట్ పేపర్లతో ఎన్నికలు పెట్టండి:

మోడీకి ఖర్గే కౌంటర్

పెన్ పవర్ డెస్క్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే సవాల్ విసిరారు. బీజేపీకి తమ ఎన్నికల పనితీరుపై అంతగా నమ్మకముంటే తక్షణమే పార్లమెంటును రద్దు చేసి బ్యాలెట్ పేపర్లతో దేశవ్యాప్తంగా ఎన్నికలు నిర్వహించాలని ఛాలెంజ్ చేశారు. ఇటీవల నాలుగు రాష్ట్రాల్లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఒక్క

- మిగతా 2లో

తిరుమలలో నీటి కొరత లేదు

టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు

- తిరుమలలో 150 రోజులకు సరిపడా నీటి నిల్వలు
- వర్షాలు ఆలస్యమైనా ఇబ్బందులు రాకుండా ప్రత్యామ్నాయ ప్రణాళికలు
- డ్యామ్‌లను పరిశీలించిన టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు
- నీటి భద్రతకు దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందిస్తున్నామని వెల్లడి
- సీఎం చంద్రబాబు దృష్టికి కూడా ఈ అంశాన్ని తీసుకెళ్లినట్లు వెల్లడి

- మిగతా 2లో

ఇంట్లో పాతిపెట్టిన డ్రమ్ముల్లో.. రూ.కోట్ల విలువైన నోట్ల కట్టలు

పెన్ పవర్ డెస్క్: ఉత్తర్ ప్రదేశ్‌లోని ఓ ఇంట్లో సోదాలు నిర్వహించిన పోలీసులకు భారీ మొత్తంలో నగదు లభ్యమైంది. పాతిపెట్టిన డ్రమ్ములను వెలికి తీయగా నోట్ల కట్టలు బయటపడ్డాయి. రూ.కోట్లలో నగదు లభించడం స్థానికంగా సంచలనంగా మారింది. ఈ వ్యవహారంపై పోలీసులు ముమ్మర దర్యాప్తు చేపట్టారు. దొంగతనాలు చేయగా వచ్చిన డబ్బును ఇక్కడ పాతిపెట్టి ఉంటారని భావిస్తున్నారు. ప్రయాగ్‌రాజ్‌లోని రాకేశ్ యాదవ్ అలియాస్ మహాకాళ్ అనే వ్యక్తి ఆస్తులపై స్థానికులకు పలు అనుమానాలున్నాయి. అతడి పూర్వీకుల ఇంట్లో భారీ మొత్తంలో విలువైన వస్తువులు

- మిగతా 2లో

మియాపూర్‌లో 550 ఎకరాల భూమి ప్రభుత్వానిదే

సుప్రీం కీలక తీర్పు

పెన్ పవర్ డెస్క్: రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం మియాపూర్ సర్వే నెంబర్ 100, 101లో భూ వివాదంపై సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వం విజయం సాధించింది. ఈ రెండు సర్వే నెంబర్లలో 550ఎకరాల భూమి తమదేనంటూ కొందరు గతంలో ఆక్రమించే ప్రయత్నం చేశారు. అయితే..

- మిగతా 2లో

ఏపీ సీఎం చంద్రబాబును అభినందిస్తున్నా

పెన్ పవర్ డెస్క్:“తెలంగాణ కంటే తక్కువ వర్షపాతం ఉన్నా ఏపీలో కరవు లేదు. చంద్రబాబు ముందు చూపుతో నీళ్లు ఎత్తిపోసుకున్నారు. నీళ్లు ఎత్తిపోసుకోవడం

- మిగతా 2లో

రైల్వే ప్లాట్‌ఫామ్‌పై డ్రోన్ దాడి.. 13 మంది మృతి

పెన్ పవర్ డెస్క్: రష్యా-ఉక్రెయిన్ మధ్య ఉద్రిక్తతలు నానాటికీ తీవ్రమవుతున్నాయి. తాజాగా ఉక్రెయిన్‌లోని ఓ రైల్వే ప్లాట్‌ఫామ్‌పై మాస్కో దళాలు డ్రోన్ దాడికి చోటుచేసుకుంది. పోరిజియాకు

- మిగతా 2లో

ఎడిటర్ వ్యూ

యూపీలో టగ్ ఆఫ్ వార్... కమలానికి డేంజర్ బెల్స్

ఉత్తరప్రదేశ్ శాసనమండలి ద్వైవార్షిక ఎన్నికల ఫలితాలు రాష్ట్ర రాజకీయాల్లో సరికొత్త ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. బీజేపీకి తిరుగులేని కంచుకోటలుగా భావించే పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గాల్లో ప్రధాన ప్రతిపక్షమైన సమాజ్‌వాదీ పార్టీ చొచ్చుకుపోయింది. మొత్తం 11 స్థానాలు 5 గ్రాడ్యుయేట్స్, 6 టీచర్స్ నియోజకవర్గాలకు జరిగిన ఎన్నికల్లో అధికార బీజేపీ 5 స్థానాలను గెలుచుకోగా, అఖిలేష్ యాదవ్ నేతృత్వంలోని ఎస్పీ 4 స్థానాల్లో జయకేతనం ఎగురవేసింది. కేవలం ఒక్క సీటు తేడాతో అధికార పార్టీ మెజార్టీని అడ్డుకోవడమే కాకుండా, విద్యావంతులు, ఉద్యోగుల వర్గాల్లో ప్రభుత్వ వ్యతిరేకత ఏ స్థాయిలో ఉందో ఈ ఫలితాల ద్వారా ఎస్పీ స్పష్టమైన రాజకీయ సందేశాన్ని పంపింది. ఈ ఫలితాల్లో అత్యంత విస్మయకరమైన అంశం ప్రధాని నరేంద్ర మోదీ లోక్‌సభ నియోజకవర్గమైన వారణాసి ఉపాధ్యాయ స్థానాన్ని ఎస్పీ కైవసం చేసుకోవడం. కాషాయ పార్టీకి కంచుకోట లాంటి వారణాసిలో బీజేపీ అభ్యర్థిని మట్టికరిపిస్తూ ఎస్పీ అభ్యర్థి లాల్ బిహారీ యాదవ్ సాధించిన విజయం లక్నో నుంచి ఢిల్లీ దాకా చర్చనీయాంశంగా మారింది. అంతేకాకుండా మేధావులు, విద్యావంతులకు కేంద్రమైన అలహాబాద్-ఝాన్సీ గ్రాడ్యుయేట్స్ స్థానంతో పాటు ఆగ్రా డివిజన్లలో సైతం సమాజ్‌వాదీ పార్టీ విజయదుందుభి మోగించింది. సీఎం యోగి ఆదిత్యనాథ్ ఇలాకా గోరఖ్‌పూర్, మీరట్ తదితర స్థానాల్లో బీజేపీ బయటపడినప్పటికీ.. గతంలో ఎన్నడూ లేని విధంగా పట్టభద్రుల స్థానాల్లో ఎస్పీ సాధించిన ఈ స్ట్రైక్ రేట్ కమలనాథులను ఆత్మరక్షణలోకి నెట్టింది. సాధారణంగా ఉపాధ్యాయ, పట్టభద్రుల స్థానాలంటే బీజేపీ, ఆరెస్సెస్ అనుబంధ సంఘాలకే మొదటి ప్రాధాన్యత ఉంటుందన్న సంప్రదాయానికి ఈ ఫలితాలు గండికొట్టాయి. నిరుద్యోగ సమస్య, పాత పెన్షన్ స్కీమ్ పునరుద్ధరణ డిమాండ్, కాంట్రాక్ట్ ఉపాధ్యాయుల సర్వీస్ క్రమబద్ధీకరణ వంటి క్షేత్రస్థాయి అంశాలను ఎస్పీ ఎన్నికల అస్త్రాలుగా మార్చుకోవడంలో పూర్తిస్థాయిలో సఫలీకృతమైంది. యువత, మధ్యతరగతి ఉద్యోగ వర్గాల్లో నెలకొన్న అసంతృప్తిని ఓట్ల రూపంలో మలచుకోవడంలో అఖిలేష్ యాదవ్ నెరిపిన సైలెంట్ ఆపరేషన్ తిరుగులేని ఫలితాన్ని ఇచ్చింది. కేవలం యాదవులు, మైనార్టీల ఓటు బ్యాంకు మాత్రమే కాకుండా.. విద్యావంతులు, పట్టభద్రులు, ఉపాధ్యాయ వర్గాల్లోనూ తమకు తిరుగులేని ఆమోదం లభిస్తోందని ఈ 4 ఎమ్మెల్సీ విజయాల ద్వారా ఎస్పీ నిరూపించుకుంది. రాబోయే ఎన్నికలకు ముందు విపక్ష శ్రేణుల్లో ఈ విజయం కొత్త ఊపును తీసుకురాగా, పట్టణ-విద్యావంతుల ఓటర్లను తిరిగి ప్రసన్నం చేసుకునేందుకు సరికొత్త వ్యూహాలు రచించాల్సిన అనివార్యతలోకి అధికార బీజేపీ వెళ్లిపోయిందిద

తుపాను బాధితులకు అండగా నిలవండి

- మొదటి పేజి తరువాయి

అధికార పార్టీ నేతలు 'బియ్యం మాఫియా'ను ప్రోత్సహిస్తూ కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి జిల్లా అధ్యక్షులు, రీజనల్ కో-ఆర్డినేటర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ... 'గ్రామ, వార్డు సచివాలయాల నిర్వీర్యం, వాలంటీర్ల వ్యవస్థ రద్దు ప్రభావం తుపాను సహాయక చర్యలపై స్పష్టంగా కనిపిస్తోంది. ప్రభుత్వం విపత్తులను ఆదాయ వనరుగా మార్చుకోవాలనుకుంటోంది' అని విమర్శించారు. సోనా మసూరి బియ్యం ధర కేజీ రూ.90 దాటిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వంలోని కీలక నేతలే బియ్యం ధరల పెరుగుదలకు కారణమని ఆరోపించారు. 'మంత్రి పయ్యావుల వియ్యంకుడు సహా టీడీపీ నేతలు బియ్యాన్ని మార్కెట్లోకి రానీయకుండా బ్లాక్ చేసి, ఎక్స్‌పోర్టు చేస్తున్నారు. విపత్కర పరిస్థితుల్లోనూ బియ్యం మాఫియాను ప్రోత్సహిస్తున్నారు' అని జగన్ వ్యాఖ్యానించారు. తుపాను కారణంగా వరి, ఆక్వా, పండ్ల తోటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, ఈ క్లిష్ట సమయంలో బాధితులకు తోడుగా నిలవాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ధాన్యం సేకరణలో రైతులకు అండగా ఉంటూ, ప్రతి గింజనూ ప్రభుత్వం కొనుగోలు చేసేలా ఒత్తిడి తీసుకురావాలని జగన్ స్పష్టం చేశారు.

కూటమి ప్రభుత్వానికి ఓటమి భయం పట్టుకుంది

- మొదటి పేజి తరువాయి

టాప్ వాహన ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోజా మాట్లాడుతూ అధికార కూటమిపై విరుచుకుపడ్డారు. "నిజంగా దమ్ము, ధైర్యం ఉంటే పోటీ చేసి గెలవాలి కానీ, వెన్నుపోటు రాజకీయాలు చేస్తున్నారు. నగరి మున్సిపల్ ఛైర్మన్ పదవిని కుట్రపూరితంగా ఏకగ్రీవం చేసుకున్నారు" అని రోజా ఆరోపించారు. మున్సిపల్ కమిషనర్ బాలాజీ నాయక్ టీడీపీకి తొత్తుగా వ్యవహరిస్తూ, సీఎం కార్యాలయం నుంచి వచ్చిన ఆదేశాలతో ఈ ఏకగ్రీవానికి సహకరించారని ఆమె ఆరోపించారు. స్క్రూటినీలో ఆమోదం పొందిన తమ అభ్యర్థి నామినేషన్‌ను తర్వాత ఎలా తిరస్కరిస్తారని ప్రశ్నించారు. ఈ ఏకగ్రీవాన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో హౌస్ మోషన్ పిటిషన్ దాఖలు చేశామని, తమకు న్యాయవ్యవస్థపై పూర్తి నమ్మకం ఉందని రోజా స్పష్టం చేశారు. గత రెండున్నరేళ్లుగా నగరిలో ఒక్క అభివృద్ధి పని కూడా చేపట్టలేదని, వైసీపీ పాలనలో జరిగిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ ఎన్నికల్లో సైకిల్‌ను తుక్కు తుక్కుగా ఓడించి, కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని ఆమె పిలుపునిచ్చారు.

కొందరు తుపాను హెచ్చరికలను ఎగతాళి చేశారు.. తర్వాత వాస్తవం తెలుసుకున్నారు: సీఎం చంద్రబాబు

"తుపానును మనం పూర్తిగా నివారించలేం. కానీ, మనకు ఉండే ప్రత్యేక పరిస్థితుల్లో దాన్ని సమర్థవంతంగా ఎదుర్కొని ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించాలి. అర్నబ్ తుపానును సమర్థవంతంగా ఎదుర్కొని ఎవరికీ ఇబ్బంది లేకుండా చేసే బాధ్యత తీసుకుంటాను" అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. 'అర్నబ్' తుపాను సృష్టించిన బీభత్సం నేపథ్యంలో గురువారం ఆయన కృష్ణా, పశ్చిమ గోదావరి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో ఏరియల్ సర్వే నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ప్రభుత్వ చర్యలను, భవిష్యత్ ప్రణాళికలను సుదీర్ఘంగా వివరించారు.

ముందస్తు చర్యలతో ప్రాణనష్టం తగ్గించాం

గతంలో 1977 దివిసీమ తుపాను, 1996 కోనసీమ తుపాను సృష్టించిన విధ్వంసాలను గుర్తుచేసుకున్న చంద్రబాబు, ఆ అనుభవాలతో ఈసారి పటిష్టమైన ముందస్తు చర్యలు తీసుకున్నామని తెలిపారు. "ఈసారి ఒకే ఒక్క టార్గెట్ పెట్టుకున్నాను, ప్రాణనష్టం సున్నాగా ఉండాలని లక్ష్యంగా పెట్టుకున్నా. దురదృష్టవశాత్తు ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. టెక్నాలజీని ఉపయోగించి తుఫాను గమనాన్ని ఎప్పటికప్పుడు అంచనా వేశాం. రాత్రంతా యంత్రాంగాన్ని అప్రమత్తం చేశాం. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, పోలీస్, ఫైర్ విభాగాలను మోహరించాం. ఏ ప్రాంతంలో ఎంత తీవ్రత ఉంటుందో నిమిష నిమిషానికి సమాచారం అందించాం. దీనివల్ల అధికార యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించి ప్రాణ నష్టాన్ని గణనీయంగా తగ్గించగలిగాం" అని ఆయన వివరించారు. కొంతమంది తుపాను హెచ్చరికలను ఎగతాళి చేశారని, కానీ తీవ్రత పెరిగాక వాస్తవం గ్రహించారని అన్నారు.

30 ఏళ్ల కిందటి జ్ఞాపకాలు కళ్లముందు..

ఈ సందర్భంగా 30 ఏళ్ల క్రితం 1996లో వచ్చిన తుఫాను నాటి భయానక పరిస్థితులను చంద్రబాబు గుర్తుచేసుకున్నారు.

"ఆ రోజు నా కళ్ల ముందు ఆ దృశ్యాలు ఇంకా కదలాడుతున్నాయి. అప్పుడు ప్రైవేట్ ఫ్లైట్స్ లేవు, డిఫెన్స్ విమానంలో వచ్చాను. ఆర్మీ హెలికాప్టర్ సిబ్బంది ప్రాణాపాయం ఉంటుందని నన్ను తీసుకెళ్లలేమని చెప్పినా, నేను బలవంతం చేసి వెళ్లాను. రోడ్డు మీద దిగి మత్స్యకార గ్రామాలను చూస్తే భయంకరమైన దృశ్యాలు కనిపించాయి. ముమ్మడివరం, అమలాపురంలో దిగి ప్రజలకు ధైర్యం చెప్పి, రాజమండ్రి ఆర్డీవో ఆఫీసునే సెక్రటేరియట్‌గా మార్చి, ప్రతి మండలానికి ఒక సెక్రటరీని నియమించి వారం రోజుల్లో సాధారణ పరిస్థితులు తీసుకొచ్చాం. ఆనాటి పరిస్థితులతో పోలిస్తే, ఈరోజు టెక్నాలజీ సాయంతో వేగంగా స్పందించగలుగుతున్నాం" అని ఆయన తెలిపారు.

వెయ్యి మందిని పంపమని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరాను

తుపాను కారణంగా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 15,000 విద్యుత్ స్తంభాలు దెబ్బతింటాయని అంచనా వేయగా, ఒక్క కోనసీమలోనే 8,000 స్తంభాలు నేలకూలాయని చంద్రబాబు తెలిపారు.

"తుపాను తీరం దాటిన వెంటనే చెట్లను తొలగించే పనులు ప్రారంభించాం. ఈరోజు మారుమూల గ్రామాలకు కూడా రోడ్లు క్లియర్ చేశాం. విద్యుత్ పునరుద్ధరణే ఇప్పుడు మా ముందున్న ప్రధాన సవాలు. తెలంగాణ ప్రభుత్వంతో మాట్లాడి 1000 మంది సిబ్బందిని పంపమని కోరాను. అవసరమైతే తమిళనాడు, కర్ణాటక నుంచి కూడా అదనపు సిబ్బందిని తెప్పిస్తాం. ఎల్లుండిలోగా ప్రతి ఇంటికి 100% విద్యుత్ ఇచ్చే బాధ్యత తీసుకుంటాం" అని ఆయన హామీ ఇచ్చారు. టెలికమ్యూనికేషన్ సిగ్నల్స్‌కు అంతరాయం కలగకుండా జనరేటర్లు, డీజిల్ సిద్ధం చేసుకోవాలని ఆపరేటర్లకు సూచించినా, కొందరు నిర్లక్ష్యం చేశారని, వారికి అవసరమైతే ప్రభుత్వమే డీజిల్ ఖర్చులు భరిస్తుందని చెప్పామని అన్నారు.

నష్టపరిహారంపై స్పష్టమైన హామీ

తుపాను వల్ల ప్రాథమికంగా రూ. 4,600 కోట్లకు పైగా నష్టం వాటిల్లిందని ముఖ్యమంత్రి వెల్లడించారు. "కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో మాట్లాడాను. ఆయన స్వయంగా ఫోన్ చేసి శుక్రవారం కేంద్ర బృందాన్ని పంపిస్తానని చెప్పారు. ప్రాథమిక నష్టాల నివేదికను కేంద్రానికి పంపాం. కేంద్ర బృందం పర్యటన తర్వాత పూర్తిస్థాయి నివేదిక అందించి సహాయం కోరతాం" అని తెలిపారు.

బాధితులకు అందించే పరిహారంపై స్పష్టత ఇస్తూ, "కొబ్బరి, ఆయిల్ పామ్ చెట్టుకు రూ. 1,500 చొప్పున పరిహారం అందిస్తాం. పునరావాస కేంద్రాల నుంచి ఇళ్లకు వెళ్లే ప్రతి కుటుంబానికి 25 కిలోల బియ్యం, ఇతర నిత్యావసరాలతో కూడిన ప్యాకేజీతో పాటు కొంత నగదు కూడా అందిస్తాం. వ్యవసాయ, ఉద్యాన పంటల నష్టాన్ని అంచనా వేసి రైతులకు నష్టం జరగకుండా ఆదుకుంటాం. ఈసారి పంటలకు బీమా కూడా చేయించాం కాబట్టి దిగుబడి తగ్గినా పరిహారం అందుతుంది" అని భరోసా ఇచ్చారు.

విలేకరులు అడిగిన ప్రశ్నలకు బదులిస్తూ, ఎన్నికలకు, సహాయక చర్యలకు సంబంధం లేదని, విపత్తు వచ్చినప్పుడు ప్రజలను ఆదుకోవడం తన బాధ్యత అని అన్నారు. గత 'మొంథా' తుపాను పరిహారంపై మాట్లాడుతూ, అర్హులైన ప్రతి రైతుకు నష్టపరిహారం అందిందని, ఈసారి కూడా పక్కాగా అంచనాలు వేసి త్వరలోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో తుఫానులను తట్టుకునేలా కోస్తా తీరంలోని కీలక ప్రాంతాల్లో అండర్‌గ్రౌండ్ విద్యుత్ కేబుల్ వ్యవస్థను ఏర్పాటు చేసే ఆలోచన ఉందని చంద్రబాబు వెల్లడించారు.

అమెరికా ఒప్పందంతో భారత్‌కు లాభదాయకమే..

అమెరికాతో ప్రతిపాదిత తొలి దశ వాణిజ్య ఒప్పందంపై రైతు సంఘాల్లో నెలకొన్న ఆందోళనలను కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ కొట్టిపారేశారు. ఈ ఒప్పందం వల్ల భారత రైతులు లేదా ఇతర వర్గాల ప్రయోజనాలకు ఎలాంటి హాని కలగదని ఆయన గురువారం స్పష్టమైన హామీ ఇచ్చారు. ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ, ఈ ఒప్పందం దేశానికి బలమైన తులనాత్మక ప్రయోజనాన్ని అందిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. "ఒప్పంద వివరాలు బయటకు వచ్చాక దేశ ప్రజలు సంబరాలు చేసుకుంటారు. మన రైతులు లేదా ఇతర భాగస్వాముల ప్రయోజనాల విషయంలో ఒక్క చిన్న అంశంలో కూడా రాజీ పడలేదని నేను ధైర్యంగా ప్రకటించగలను" అని పీయూష్ గోయల్ అన్నారు.

ఒప్పందం నేపథ్యం ఏమిటి?

2026 ఫిబ్రవరిలో భారత్, అమెరికా ఈ వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన ఒక ప్రాథమిక ఫ్రేమ్‌వర్క్‌ను ఆవిష్కరించాయి. దీని ప్రకారం, చాలా భారతీయ వస్తువులపై అమెరికా దిగుమతి సుంకాలను తగ్గిస్తుంది. కొన్ని సందర్భాల్లో 50 శాతం వరకు ఉన్న సుంకాలు కూడా తగ్గనున్నాయి. ప్రతిగా, భారత్ కూడా అమెరికాకు చెందిన కొన్ని పారిశ్రామిక వస్తువులతో పాటు బాదం, వాల్‌నట్స్, పండ్లు, కూరగాయలు, వైన్ వంటి వ్యవసాయ ఉత్పత్తులపై ఉన్న అడ్డంకులను, సుంకాలను తగ్గించడానికి అంగీకరించింది. అయితే, ఈ ఒప్పందంపై పూర్తి వివరాలు ఇంకా ఖరారు కావాల్సి ఉంది.

రైతు సంఘాల ఆందోళన ఎందుకు?

ఈ ఒప్పందంపై సంయుక్త కిసాన్ మోర్చా వంటి రైతు సంఘాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. మొక్కజొన్న, బాదం, యాపిల్స్, సోయాబీన్ ఆయిల్ వంటి అమెరికా ఉత్పత్తులపై సుంకాలు తగ్గించడం వల్ల, అక్కడి సబ్సిడీలతో కూడిన చౌక దిగుమతులు దేశీయ మార్కెట్లను ముంచెత్తుతాయని వారు భయపడుతున్నారు. దీనివల్ల స్థానిక రైతులకు గిట్టుబాటు ధరలు పడిపోయి, వారి ఆదాయం దెబ్బతింటుందని ఆరోపిస్తున్నారు. ఈ ఆందోళనల నేపథ్యంలోనే పీయూష్ గోయల్ పై వ్యాఖ్యలు చేశారు. సున్నితమైన వ్యవసాయ రంగాలకు ఎలాంటి ముప్పు వాటిల్లకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని, ఒప్పందం వివరాలు వెల్లడయ్యాక అందరికీ దీనిపై స్పష్టత వస్తుందని ఆయన వివరించారు.

తిరుమలలో నీటి కొరత లేదు

తిరుమల శ్రీవారి భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కీలక భరోసా ఇచ్చింది. కొండపై రానున్న 150 రోజుల వరకు తాగునీటికి ఎలాంటి ఢోకా లేదని స్పష్టం చేసింది. వర్షాలు ఆలస్యమైనప్పటికీ, భక్తులకు నీటి అవసరాలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ఠమైన ప్రత్యామ్నాయ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు.

గురువారం ఆయన టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి, బోర్డు సభ్యులు, ఇంజినీరింగ్ అధికారులతో కలిసి తిరుమలకు నీటిని సరఫరా చేసే ప్రధాన జలాశయాలను పరిశీలించారు. గోగర్భం, పాపవినాశనం, ఆకాశగంగ, కుమారధార, పసుపుధార డ్యామ్‌లలో నీటి నిల్వలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ నాయుడు మాట్లాడుతూ, "ప్రస్తుతం ఉన్న నీటి నిల్వలు సుమారు 150 రోజులకు సరిపోతాయి. ఒకవేళ వర్షాలు ఆలస్యమైనా నీటి కొరత రాకుండా ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించాం" అని వివరించారు.

ఇటీవల ఈ అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు ఛైర్మన్ వెల్లడించారు. వర్షాలు సకాలంలో కురుస్తాయని, నీటి సమస్య ఉండదనే విశ్వాసాన్ని సీఎం వ్యక్తం చేశారని నాయుడు పేర్కొన్నారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని, కల్యాణి డ్యామ్‌తో పాటు ఇతర మార్గాల ద్వారా నీటి సరఫరాను బలోపేతం చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. తిరుమలలో నీటి భద్రతకు దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందిస్తున్నామని, ఇందులో భాగంగా డ్యామ్‌లలో పూడికతీత (డ్రెడ్జింగ్), చెక్‌డ్యామ్‌ల నిర్మాణం, నీటి లీకేజీల నివారణ, నీటి సరఫరా వ్యవస్థ ఆటోమేషన్ వంటి పనులను చేపట్టనున్నట్లు వివరించారు. లక్షలాది మంది శ్రీవారి భక్తులకు నిరంతరాయంగా, స్వచ్ఛమైన నీటిని అందించడమే తమ బాధ్యత అని బీఆర్ నాయుడు స్పష్టం చేశారు.

పార్లమెంట్ రద్దు చేసి బ్యాలెట్ పేపర్లతో ఎన్నికలు పెట్టండి

- మొదటి పేజి తరువాయి

చోట కూడా విజయం సాధించలేదు. దీంతో ప్రధాని మోదీ కాంగ్రెస్?ను విమర్శించారు. ఈవీఎంలపై ఆరోపణలు చేస్తోన్న కాంగ్రెస్ బ్యాలెట్ పేపర్లతో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్ని స్థానాలు గెలించిందని సెటైర్ వేశారు. ఈ క్రమంలో ప్రధాని మోడీ వ్యాఖ్యలకు ఖర్గే కౌంటర్ ఇచ్చారు. గురువారం (అక్టోబర్ 29) బెంగళూర్?లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గతంలో బ్యాలెట్ పేపర్లు ఉన్న కాలంలోనే బీజేపీ కేవలం రెండు పార్లమెంటు స్థానాలను మాత్రమే గెలుచుకుందని గుర్తు చేశారు.

చిన్నపాటి విజయాలతో బీజేపీకి అహంకారం తగదని మండిపడ్డారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమి పాలైనంత మాత్రాన బ్యాలెట్ పేపర్లతో ఎన్నికలు నిర్వహించాలని తమ డిమాండ్ వదులుకోబోమని స్పష్టం చేశారు. భవిష్యత్తులో జరిగే అన్ని ఎన్నికలను బ్యాలెట్ పత్రాలనే నిర్వహించాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తూనే ఉంటుందని స్పష్టం చేశారు.

బ్యాలెట్ పేపర్లతో జరిగిన ఎన్నికల్లో బీజేపీ గెలిచినంత మాత్రాన బీజేపీ ఈసీని మేనేజ్ చేయడంలేదని అర్థం కాదన్నారు. బ్యాలెట్ ఎన్నికలపై బీజేపీకి అంత నమ్మకం ఉంటే తక్షణమే పార్లమెంట్?ను రద్దు చేసి దేశవ్యాప్తంగా బ్యాలెట్ పేపర్లతో సాధారణ ఎన్నికల నిర్వహించాలని ఖర్గే సవాల్ విసిరారు. కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం దేశంలో ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ పేరిట అక్రమాలకు పాల్పడుతున్నాయని ఆరోపించారు. పేదలు, మైనారిటీల ఓట్లను తొలగిస్తున్నారన్నారు. ఈ అక్రమాలకు వ్యతిరేకంగా చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వైఖరిని నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఆందోళనలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. నవంబర్ 1న ఢిల్లీలో భారీ నిరసన ర్యాలీ కూడా చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.

రైల్వే ప్లాట్‌ఫామ్‌పై డ్రోన్ దాడి.. 13 మంది మృతి

- మొదటి పేజి తరువాయి

వెళ్తున్న రైలు.. దినిప్రో స్టేషన్‌లో ప్లాట్‌ఫామ్‌పై ఆగి ఉండగా ఈ డ్రోన్ దాడి చోటుచేసుకుంది. ఆ సమయంలో అక్కడ విపరీతమైన రద్దీ ఉంది. ఎయిర్ సైరన్లు మోగినా.. దాడి గురించి హెచ్చరించినా ప్రయాణికులు పట్టించుకోలేదని, దీంతో ప్రాణనష్టం ఎక్కువగా ఉందని స్థానిక అధికారులు వెల్లడించారు. ఇప్పటివరకు 13 మంది మరణించగా.. పదుల సంఖ్యలో ప్రయాణికులు గాయపడ్డారు. భద్రతా సిబ్బంది తక్షణమే సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ ఎక్స్ వేదికగా స్పందిస్తూ రష్యా (=బంంఋ)పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రష్యా సంపన్నులు, ఆ దేశ ఇంధన రంగంపై పశ్చిమ దేశాలు ఆంక్షలు ఎత్తివేయగానే.. మాస్కో తమపై తీవ్రంగా విరుచుకుపడుతోందని ఆరోపించారు. ఇకనైనా ఆ దేశంపై మళ్లీ కఠిన ఆంక్షలు తీసుకొచ్చి.. రష్యా యుద్ధ సామర్థ్యాన్ని నిలువరించాలని ఈయూ, అమెరికా, జీ7 కూటమిని కోరారు.

అర్నబ్ తుపాను అనంతర చర్యలు.. రంగంలోకి దిగిన పవన్ కల్యాణ్!

- మొదటి పేజి తరువాయి

ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేశారు. ఈ బృందాలు తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పారిశుద్ధ్యం, పర్యావరణ పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తూ, అక్కడి పరిస్థితులకు అనుగుణంగా అవసరమైన చర్యలు తీసుకుంటాయి. అదేవిధంగా, తుపాను ప్రభావిత ప్రాంతాల్లో తాగునీటి నాణ్యతను పరిశీలించేందుకు ప్రత్యేక వాటర్ టెస్టింగ్ బృందాలను కూడా రంగంలోకి దించారు. నీటి ద్వారా వ్యాధులు ప్రబలకుండా నివారించడం, పారిశుద్ధ్య పరిస్థితులను మెరుగుపరచడంపై ఈ బృందాలు దృష్టి సారిస్తాయి.

ఏపీ సీఎం చంద్రబాబును అభినందిస్తున్నా

- మొదటి పేజి తరువాయి

వల్లే ఏపీలో కరవు, క్రాప్‌హాలిడే లేవు. ఈ విషయంలో చంద్రబాబును అభినందిస్తున్నా" అని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. తెలంగాణలో లోటు వర్షపాతం 17 నుంచి 20 శాతం మాత్రమే ఉందని, సీఎం రేవంత్ వల్లే రాష్ట్రంలో కరవు వచ్చిందన్నారు. "కరవుపై రేవంత్‌రెడ్డి అవాస్తవాలు చెబుతున్నారు. తీవ్రమైన కరవులో ఉన్నామని చెబుతూనే.. మూసీ సుందరీకరణ ఎందుకు? మూసీ పేరుతో రూ.1.50 లక్షల కోట్ల లూటీకి సిద్ధమయ్యారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఏం జరుగుతుందో రాహుల్ గాంధీకి ఏమైనా తెలుస్తోందా. రాష్ట్రం ఓవైపు కరవుతో అల్లాడుతుంటే.. మూసీ సుందరీకరణ చేపడుతున్నారు" అని కేటీఆర్ విమర్శించారు.

ఇంకా క్షమాపణలు చెప్పేవాళ్లు చాలా మంది ఉన్నారు

మాజీ మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలు ఇంకా చూడలేదని, చూశాక లీగల్ టీమ్‌తో చర్చిస్తానని చెప్పారు. నిజం నిలకడ మీద తేలుతుందని పెద్దలు ఎప్పుడో చెప్పారు.. ఇంకా క్షమాపణలు చెప్పేవాళ్లు చాలా మంది ఉన్నారని కేటీఆర్ వ్యాఖ్యనించారు. తనపై వచ్చిన ఆరోపణలన్నీ దూది పింజల్లా తేలిపోతాయన్నారు.

ఇంట్లో పాతిపెట్టిన డ్రమ్ముల్లో.. రూ.కోట్ల విలువైన నోట్ల కట్టలు

- మొదటి పేజి తరువాయి

ఉండవచ్చని పోలీసు ఉన్నతాధికారులకు సమాచారం వచ్చింది. అప్రమత్తమైన పోలీసులు ప్రత్యేక ఆపరేషన్ చేపట్టారు. ఇందుకోసం అసిస్టెంట్ డీసీపీ నేతృత్వంలో ఓ బృందాన్ని ఏర్పాటు చేశారు. ముందస్తుగా ఆ గ్రామం మొత్తం విద్యుత్‌ను నిలిపివేసి.. ఆ తర్వాత అనుమానిత ఇంట్లో సోదాలు నిర్వహించారు. ఓ గదిలో అనుమానాస్పద ప్రదేశంలో తవ్వకాలు జరిపారు. అక్కడ మూడు డ్రమ్ములను గుర్తించారు. వాటిలో నోట్ల కట్టలను చూసి సిబ్బంది అవాక్కయ్యారు. దాదాపు ఐదు గంటలపాటు ఈ ఆపరేషన్ కొనసాగింది. నగదు స్వాధీనం చేసుకొన్న పోలీసులు ఆదాయ పన్ను అధికారులకు సమాచారమిచ్చారు. రాకేశ్ సోదరుడిని అదుపులోకి తీసుకోవడంతోపాటు అతడి కుటుంబీకులను ప్రశ్నిస్తున్నారు. వారి పండ్లతోటలు, వ్యవసాయ క్షేత్రాల్లోనూ మరిన్ని సోదాలు నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. ముందస్తుగా ఆ ప్రాంతంలో భారీ స్థాయిలో బలగాలను మోహరించారు. - ఈటీవీ భారత్

మియాపూర్‌లో 550 ఎకరాల భూమి ప్రభుత్వానిదే

- మొదటి పేజి తరువాయి

2003లో హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ సుప్రీం కోర్టులో ప్రైవేట్ వ్యక్తులు దాఖలు చేసిన అప్పీళ్లను ఇవాళ సుప్రీంకోర్టు కొట్టివేసింది. 550 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో ఉన్న ప్రభుత్వ భూమి పరిరక్షణకు చూపిన ప్రత్యేక చొరవను కోర్టు అభినందించింది. వాస్తవానికి మియాపూర్ భూములకు సంబంధించి, జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ రిజిస్ట్రేషన్లను రద్దు చేస్తూ శేరిలింగంపల్లి మండల తహసీల్దార్ తీసుకున్న నిర్ణయాన్ని 2003లోనే ఉమ్మడి హైకోర్టు సమర్థించింది. ఈ భూములను జాగీర్దార్ కైసరుద్దీన్ చట్టబద్ధమైన వారసులైన అమీరున్నిషా ఇతరుల నుంచి చట్టబద్ధంగా పొందామని, తమ '×తీతీవజశీఝుఎశ్రీవ +ూూ', 'సనద్' హక్కులకు ఎటువంటి ఆటంకం కలగకుండా చూడాలని పార్థసారధి, సువిశాల్ జైన్‌లు కోర్టును అభ్యర్థించారు. రిజిస్టర్డ్ పత్రాలను రద్దు చేసే అధికారం శేరిలింగంపల్లి తహసీల్దార్‌కు లేదని కోర్టులో వాదించారు. ఈవాదనలపై ప్రభుత్వ న్యాయవాదులు కూడా సుదీర్ఘ వివరణ ఇచ్చారు. జాగీర్దార్ కైసరుద్దీన్‌కు అప్పట్లోనే పరిహారం చెల్లించినందున ఈ భూములపై ఎలాంటి హక్కులను క్లెయిమ్ చేసే అవకాశం వారసులుగా చెబుతున్న వారికి లేదని స్పష్టం చేశారు. ఇరుపక్షాల వాదనలు విన్న సుప్రీంకోర్టు ధర్మాసనం కోట్లాది రూపాయల విలువైన భూములు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లేలా అనుమతించబోమని, ఇలాంటి విషయాల్లో కోర్టు మౌనంగా ఉండలేదని ధర్మాసనం స్పష్టం చేసింది.

ఓటుకు నోటు తీసుకుంటే ప్రజాస్వామ్యానికి నష్టం

- ధన, మద్యం ప్రలోభాలకు దూరంగా ఉండాలని జైభారత్ ఆధ్వర్యంలో పోస్టర్ల ఆవిష్కరణ

శ్రీకాళహస్తి, పెన్ పవర్, అక్టోబర్ 29:
ఎన్నికల్లో ధన, మద్యం ప్రవాహాన్ని అడ్డుకోవాలని, ఓటును నోటుకు అమ్ముకోవద్దని జైభారత్ ఆధ్వర్యంలో గురువారం శ్రీకాళహస్తి పట్టణంలోని గాంధీ విగ్రహం, అంబేద్కర్ విగ్రహాల కూడళ్ల వద్ద అవగాహన పోస్టర్లను ఆవిష్కరించారు.

ఓటుకు నోటు తీసుకోవడం వల్ల ఐదేళ్ల భవిష్యత్తును స్వార్థ రాజకీయాలకు బలి చేసినట్లవుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఓటు హక్కును డబ్బుకు అమ్ముకోకుండా, ప్రలోభాలకు లొంగకుండా ప్రజలు తమ నిర్ణయాన్ని స్వేచ్ఛగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో పారదర్శకత, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.
ఈ కార్యక్రమంలో జైభారత్ నాయకులు శ్యాంసుందర్, హరినాథ్, రజిని, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్ రాయలసీమ

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా । తిరుపతి । చిత్తూరు । వై.ఎస్.ఆర్. కడప

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం.. సీపీఎం ప్రచారం హోరు

- పాతవీరాపురం ఎంపీటీసీ అభ్యర్థి చల్లా సరళ ఇంటింటి ప్రచారం

ఏర్పేడు,పెన్ పవర్,అక్టోబర్ 29:
ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన అజెండాగా సీపీఎం పార్టీ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేసింది. పాతవీరాపురం ఎంపీటీసీ ప్రాదేశిక నియోజకవర్గ పరిధిలోని గోపాలపురం, మాధవమాల గ్రామాల్లో గురువారం ఎంపీటీసీ అభ్యర్థి చల్లా సరళతో పాటు పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలను అడిగి

తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా అభ్యర్థి చల్లా సరళ మాట్లాడుతూ.. గ్రామాల్లో తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, రహదారులు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తానని తెలిపారు. ప్రజల సమస్యలపై ప్రజాప్రతినిధిగా గళమెత్తుతూ, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల పక్షాన నిలబడి సమస్యల పరిష్కారం కోసం పోరాడే అభ్యర్థులను ఆదరించి గెలిపించాలని ఓటర్లను కోరారు.
సీపీఎం నాయకులు మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి హక్కుల కోసం పోరాడే కమ్యూనిస్టు అభ్యర్థి చల్లా సరళకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.
ఈ ప్రచార కార్యక్రమంలో సీపీఎం నాయకులు రంగయ్య, కరిముల్లా, వెంకటేశ్వరరావు, వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

జ్ఞానంభ కండ్రిగలో వైసీపీ ఇంటింటి ప్రచారం

- ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం పిలుపు

తొట్టంబేడు,పెన్ పవర్, అక్టోబర్ 29:
తొట్టంబేడు మండలం జ్ఞానంభ కండ్రిగ గ్రామంలో వైసీపీ జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించింది. గురువారం వైసీపీ జెడ్పీటీసీ అభ్యర్థి ఉన్నం వాసుదేవ నాయుడుకు మద్దతుగా ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం ఇంటింటి ప్రచారం చేపట్టి, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు.
గత వైసీపీ ప్రభుత్వ హయాంలోనే గ్రామాల్లో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందాయని, వాటి కొనసాగింపునకు వైసీపీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సేవ చేసే ఉన్నం వాసుదేవ నాయుడును అత్యధిక

మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి నాయకత్వానికి మద్దతుగా నిలవాలని కోరారు.
ఈ ప్రచారంలో వైసీపీ మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, అభిమానులు పాల్గొన్నారు.

ఒక అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్త.

పెన్ పవర్ రొంపిచర్ల మండలం అక్టోబర్ 29.

ఒక్కఅవకాశంఇవ్వాలని తానేమిటో అభివృద్ధి చేసిచూపిస్తానని రొంపి చర్ల వైఎస్సార్ సీపీ జడ్పిటిసి అభ్యర్థి కోటా సుష్మ అన్నారు. గానుగ చింత, మోటమల్లెల గ్రామపంచాయతీలో గురువారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలను ఘోరంగా మోసం చేసింది అన్నారు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయలేదన్నారు. ఆడబిడ్డ అనేది నిరుద్యోగ భృతి వంటివి అసలే చేయలేదన్నారు. తాను ఉద్యోగం వదిలి రాజకీయాలకు వచ్చానని తన అందరూ ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు పురుషోత్తం రెడ్డి, ఈశ్వర్ రెడ్డి,విజయ శేఖర్, కోట వెంకటరమణ, శ్రీధర్ నాయుడు, ఉమాపతి రెడ్డి ప్రశాంత్ రెడ్డి, యశ్వంత్ రెడ్డి, కుమార్ నాయుడు, సురేందర్ నాయుడు, రామకృష్ణ నాయుడు, శ్రీనాథ్ నాయుడు , బాబు, పాల్గొన్నారు.

ఊరువాడ ఏకమైనట్లుగా వైసిపి ఎన్నికల ప్రచారం.

అభ్యర్థులపైఅడుగడుగునపూల వర్షం కురిపిస్తూ ఆశీర్వదించిన ప్రజలు.

పెన్ పవర్, అక్టోబర్ 28, నెల్లూరు బ్యూరో
నెల్లూరు రంగనాయకుల పేట గోపురం వీధి లో వైసిపి ఎన్నికల ప్రచార కార్యక్రమానికి వైసిపి జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి , వైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ,మాజీ వీూ ఆదాల ప్రభాకర్ రెడ్డి హాజరై,...వైసిపి మేయర్ అభ్యర్థి ఆనం విజయకుమార్ రెడ్డి ,69వ డివిజన్ వైసిపి కార్పొరేటర్ అభ్యర్థి షేక్ మహబూబ్ బాషా తో కలిసి .. ఎన్నికల ప్రచారం నిర్వహించారు.
ఈ సందర్భంగా రోడ్ షో నిర్వహించి..నెల్లూరు నగర మేయర్ గా ఆనం విజయ కుమార్ రెడ్డి ని, 69వ డివిజన్ కార్పొరేటర్ గా మహబూబ్ బాషా ని ప్రజలు ఫ్యాను గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.
మేయర్ గా ఆనం విజయకుమార్ రెడ్డి ని, కార్పొరేటర్ గా మహబూబ్ బాషా ని ప్రజలు గెలిపించుకుంటే .. నగర అభివృద్ధి తో పాటు.. ఈ ప్రాంత అభివృద్ధి.. ఆస్కారం ఏర్పడుతుందని ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.

మానసిక ఆరోగ్యంపై అవగాహనతోనే విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు.

పెన్ పవర్ రొంపిచర్ల మండలం అక్టోబర్ 29
రొంపిచెర్ల బాలుర పాఠశాలలో విద్యార్థులకు మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని మిడిమి రాజేష్నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు మానసిక ఆరోగ్యం ప్రాముఖ్యత, ఒత్తిడిని అధిగమించే మార్గాలు,భావోద్వేగాలను నియంత్రించుకోవడం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవడం, సానుకూల దృక్పథంతో ముందుకు సాగడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యార్థుల జీవితంలో మానసిక ఆరోగ్యం ఎంతో ముఖ్యమైనదని పేర్కొన్నారు. చదువులు, పరీక్షలు, పోటీలు, భవిష్యత్తుపై ఆందోళన వంటి కారణాలతో విద్యార్థులు కొన్నిసార్లు మానసిక ఒత్తిడికి గురవుతారని తెలిపారు. అలాంటి పరిస్థితుల్లో విద్యార్థులు తమ సమస్యలను మనసులో దాచుకోకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్నేహితులతో పంచుకోవాలని సూచించారు.శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యానికి కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని, విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, సహనం, క్రమశిక్షణ, సానుకూల ఆలోచనా విధానం పెంపొందించాలని తెలిపారు.
మానసిక సమస్యలను బలహీనతగా భావించకుండా, అవసరమైనప్పుడు నిపుణుల సహాయం తీసుకోవాలని సూచించారు.పాఠశాల స్థాయిలో ఇటువంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థులు తమ భావోద్వేగాలను అర్థం చేసుకోవడంతో పాటు, సమస్యలను ధైర్యంగా ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంపొందించుకోగలరని పేర్కొన్నారు.
విద్యార్థులు ఆరోగ్యకరమైన జీవనశైలిని

అలవర్చుకుంటూ చదువుల్లోనూ, వ్యక్తిగత జీవితంలోనూ ఉన్నత లక్ష్యాలను సాధించాలనిఆకాంక్షించారు.కార్యక్రమంలో మహేష్ బాబు, అమరా నాయక్, రామ మూర్తి, లాల్ షా, నాగరాజ, పురుషోత్తమ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, శ్రీనివాసులు, సాజిద్ బాషా, లీలావతి, కళ్యాణి, లక్ష్మీ, రిజ్వానా. తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించండి

డీసీసీ అధ్యక్షుడు బాలగురవం బాబు పిలుపు

శ్రీకాళహస్తి,పెన్ పవర్,అక్టోబర్ 29:
నాగలాపురం మండలంలో కాంగ్రెస్ పార్టీ జెడ్పీటీసీ అభ్యర్థి ఇళయరాజా, సెగ్మెంట్-2 ఎంపీటీసీ అభ్యర్థి షణ్ముగం విజయాన్ని కాంక్షిస్తూ తిరుపతి జిల్లా డీసీసీ అధ్యక్షుడు బాలగురవం బాబు ఆధ్వర్యంలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలగురవం బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రజలు ఆశీర్వదించి, అత్యధిక ఓట్లతో భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి, సూళ్లూరుపేట నియోజకవర్గ సమన్వయకర్త కిరణ్, జిల్లా ఉపాధ్యక్షుడు కరీముల్లా, జిల్లా కార్యదర్శి మణి దేవదానం, జిల్లా ఎస్టీ సెల్ చైర్మన్ జ్యోతేశ్వర్ నాయక్, జిల్లా కలెక్టరేట్ రిప్రజెంటేటివ్ చైర్మన్ చిరంజీవి, జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి ప్రేమసుందరం, శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు సురేంద్ర రెడ్డి, నాగలాపురం మండల అధ్యక్షుడు తిరుమలై, సూళ్లూరుపేట పట్టణ అధ్యక్షుడు సునీల్ రెడ్డి, జిల్లా, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ సీనియర్ నేత బీసీ బాబు ఇంట్లో విషాదం

- బీసీ బాబు సతీమణి ఉమా మహేశ్వరి హఠాన్మరణం

- పార్థివ దేహానికి నివాళులు అర్పించిన మంత్రి నారాయణ,

- డిప్యూటీ మేయర్ రూప్ కుమార్

పెన్ పవర్, అక్టోబర్ 29, నెల్లూరు బ్యూరో
టిడిపి సీనియర్ నేత బీసీ బాబు సతీమణి ఉమామహేశ్వరి హఠాత్ మరణం చెందడం పట్ల స్థానికంగా తీవ్ర విషాదం నెలకొంది.ఈ సమాచారం తెలియగానే రాష్ట్ర పురపాలకపట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ,డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ బీసీ బాబు నివాసానికి హుటాహుటిన చేరుకున్నారు.ఉమా మహేశ్వరి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం అంతిమ యాత్రలో పాల్గొని, కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. వారి కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా కల్పించారు.

పొలంలో దిగి సమస్యలుతెలుసుకున్నారు .. కలెక్టర్.యం.సాయికాంత్ వర్మ

గుంటూరు , పెన్ పవర్,అక్టోబరు 29 :
అర్నబ్‌తుపాను ప్రభావంతో భారీ వర్షాలు, బలమైన గాలుల కారణంగా వరి పంట నేలవాలిన తెనాలి మండలంలో పలు ప్రాంతాల్లో జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ గురువారం పర్యటించారు. సోమసుందర పాలెం, కంచరపాలెం గ్రామాల్లో రైతులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. రైతులతో మాట్లాడిన తరువాత నేరుగా పొలాల్లోకి దిగి పంటల పరిస్థితిని పరిశీలించారు. వర్షం పడటం గాలి ఎక్కువగా రావడంతో వారిపై నేలకు ఒరిగిందని కొద్ది రోజులు పాటు ఇదే స్థాయిలో ఉంటే పంటలు దెబ్బతింటాయని రైతులు చెప్పారు. దీనిపై వెంటనే వ్యవసాయ అధికారులతో మాట్లాడి వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనలుసలహాలుఅందించాలని ఆదేశించారు. వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల సూచనలు, సలహాలను పాటించి పంటలను రక్షించుకునే చర్యలు చేపట్టాలని కోరారు. నిలువ ఉన్న నీటిని తక్షణం బయటికి పంపించే విధంగా చర్యలు చేపట్టాలని వ్యవసాయ అధికారుల ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా మండల వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలోకి వెళ్లి పంటలు కాపాడుకునే విధంగా తగిన రైతులకు సూచనలు, సలహాలు అందించాలని చెప్పారు. నీరు ఎక్కడ నిలువ లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రైతులు ఎక్కడ నష్టపోకుండా నిరంతరం వారికి సహాయ సహకారాలు అందించాలని స్పష్టం చేశారు. పంట నష్టాలు జరిగితే వాటి నివేదికను అందజేయాలని ఆదేశించారు.
వ్యవసాయ ముఖ్య శాస్త్రవేత్తలు డా. సిహెచ్ సుజాని రావు, డా. ఎం రత్నం, డా. ఎన్.

సాంబశివరావు ఇందులో పాల్గొని రైతులకు సూచనలు అందజేశారు.
ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, తెనాలి రెవిన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీరమణి, జిల్లా వ్యవసాయ అధికారి ఎం.పద్మావతి, తాసిల్దార్ గోపాలకృష్ణ వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

ఎస్ఎస్‌టీ బృందాల నిరంతర నిఘా

ఎన్నికల జిల్లా వ్యయ పరిశీలకులు బి.విజయ్ కుమార్

విజయవాడ, పెన్ పవర్, అక్టోబర్, 29,
స్థానిక సంస్థలకు సంబంధించి జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు బి.విజయ్ కుమార్ గురువారం కొండపల్లిలో పర్యటించారు. స్థానికంగా ఏర్పాటుచేసిన స్టాటిక్ సర్వైలెన్స్ (ఎస్ఎస్‌టీ) బృంద కార్యకలాపాలను పరిశీలించారు. అదేవిధంగా దొనబండ చెక్‌పోస్టును పరిశీలించారు. కొండపల్లి మునిసిపల్ కార్యాలయాన్నిసందర్శించిఅక్కడవ్యయపరిశీలనబృందాలపనితీరునుఅడిగితెలుసుకున్నారు.
అభ్యర్థుల ఎన్నికల వ్యయాల నమోదు, ఖర్చులకు సంబంధించిన రికార్డుల నిర్వహణ, వ్యయ వివరాల పరిశీలన, నివేదికల సమర్పణ తదితర అంశాలను పరిశీలించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి అభ్యర్థి ఎన్నికల వ్యయాన్ని పారదర్శకంగా పర్యవేక్షించాలని సూచించారు. ఎన్నికల సమయంలో ఓటర్లను ప్రలోభపెట్టేందుకు నగదు, మద్యం, బహుమతులు లేదా ఇతర వస్తువుల పంపిణీ జరగకుండా ఎస్ఎస్‌టీ బృందాలు నిరంతరం

అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రధాన రహదారులు, చెక్‌పోస్టులు, ముఖ్యమైన కూడళ్ల వద్ద నిబంధనల ప్రకారం తనిఖీలు నిర్వహించాలని, విధుల్లో ఎలాంటి అలసత్వం ప్రదర్శించకూడదని విజయ్‌కుమార్ స్పష్టం చేశారు.

ప్రభుత్వ కార్యాలయాల పరిశుభ్రతకు ప్రత్యేక క్యాంపెయిన్ 6.0

విజయవాడ: పెన్ పవర్, అక్టోబర్, 29,
ప్రభుత్వకార్యాలయాల్లోపరిశుభ్రత, స్థల నిర్వహణ, పని వాతావరణాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో భారత ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక క్యాంపెయిన్ 6.0లో భాగంగా భారత ఆహార సంస్థ ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ కార్యాలయం పలు కార్యక్రమాలను చేపట్టింది.సెప్టెంబర్ 15 నుంచి అక్టోబర్ 31, 2026 వరకు రెండు దశల్లో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భాగంగా ప్రాంతీయ, క్షేత్రస్థాయి కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు కార్యాలయాల సుందరీకరణకుచర్యలుచేపట్టారు.
కార్యాలయాలు, డివిజన్లు, రికార్డు గదుల్లో పేరుకుపోయిన పాత ఫైళ్లు, రికార్డులను సమీక్షించి, అవసరం లేని వాటిని



తొలగించడంపై ప్రత్యేక దృష్టి సారించారు.
జనరల్ మేనేజర్ (రీజియన్), డిప్యూటీ జనరల్ మేనేజర్ (హెచ్‌కే)తో పాటు ఇతర సీనియర్ అధికారులుఈకార్యక్రమాలఅమలునుపర్యవేక్షించారు. పనికిరాని వ్యర్థ పదార్థాలు, కాలం చెల్లిన వస్తువులను తొలగించడం ద్వారా కార్యాలయాల్లో పరిశుభ్రమైన, ఆహ్లాదకరమైన పని వాతావరణాన్ని కల్పించేందుకు చర్యలు చేపట్టారు.

గుంటూరు నగర పాలక సంస్థలో ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్లపై సమీక్ష కమిషనర్ మయూర్ అశోక్ కె

గుంటూరు: పెన్ పవర్, అక్టోబర్, 29,

ఎన్నికల విధులను అధికారులు సమన్వయంతో, ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని గుంటూరు నగర కమిషనర్, అదనపు ఎన్నికల అధికారి కె. మయూర్ అశోక్ ఆదేశించారు.

గురువారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన రిసెప్షన్ కేంద్రం, కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించి, రిటర్నింగ్ అధికారులు, జోనల్, రూట్ అధికారులకు ఎన్నికల విధులపై అవగాహన కల్పించారు. నవంబర్ 1న పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులను పటిష్ట భద్రత మధ్య స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల నుంచి వచ్చే ఎన్నికల సామగ్రిని క్రమబద్ధంగా స్వీకరించి, రద్దీ లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. విశ్వవిద్యాలయంలోని నాలుగు బ్లాకుల్లో మొత్తం 26 కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నవంబర్ 3న జరిగే ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా సాగేందుకు ప్రతి స్టాల్ వద్ద రెండు టేబుళ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎన్నికలకు సంబంధించిన కీలక పత్రాలు, బ్యాలెట్ బాక్సులు, ఇతర సామగ్రిని జాగ్రత్తగా స్వీకరించాలని సూచించారు. రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు తమకు కేటాయించిన స్టాళ్ల నిర్వహణను పర్యవేక్షించాలని, ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పాటిస్తూ కౌంటింగ్ ప్రక్రియను వేగంగా, సమర్థవంతంగా పూర్తి చేయాలని కమిషనర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు ఐ. కిషోర్, జి. రవీంద్ర, ఇతర ఉన్నతాధికారులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం!రిపోర్టర్ లింగయ్య

విజయవాడ :పెన్ పవర్, అక్టోబర్, 29,

ఒకవైపు తుఫాను ప్రభావం.. మరోవైపు కూలి పనులు చేసుకుంటేనే కుటుంబాన్ని పోషించుకునే పరిస్థితి.. అలాంటి సమయంలో కష్టపడి సంపాదించిన నగదు చేతి నుంచి జారిపోతే ఆ బాధ వర్ణనాతీతం. అయితే, పోగొట్టుకున్న డబ్బు తిరిగి చేతికి అందడంతో ఆ నిరుపేద కూలీ ముఖంలో ఆనందం వెల్లివిరిసింది. తనకు దొరికిన నగదును సొంతం చేసుకోవాలనే ఆలోచన చేయకుండా బాధ్యతగా వ్యవహరించిన రిపోర్టర్ నిజాయితీని పలువురి ప్రశాంశించారు.

ఆర్నబ్ తుఫాను ప్రభావంతో మచిలీపట్నంలో వర్షాలు కురిసిన నేపథ్యంలో, వర్షం తగ్గిన సమయంలోనూ కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న రాంబాబు అనే వ్యక్తి రెండు రోజులు చేసిన పని కూలి తీసుకుని తన ద్విచక్ర వాహనంలో పెట్రోల్ నింపించుకునేందుకు రెవెన్యూ పెట్రోల్ బంకు వద్దకు వెళ్లాడు. పెట్రోల్ నింపించుకుని తిరిగి వెళ్తున్న క్రమంలో ఆయన వద్ద ఉన్న రూ.6 వేల నగదు పొరపాటున జారి పడిపోయాయి. తన వద్ద ఉన్న డబ్బులు పోవడంతో బాధితుడు ఆందోళన చెందాడు.

ఇదే సమయంలో పెట్రోల్ కోసం బంకు వద్దకు వెళ్లిన రిపోర్టర్ లింగయ్యకు ఆ నగదు కనిపించింది. ఆ డబ్బు ఎవరో కష్టపడి సంపాదించినదని భావించిన ఆయన, నగదును తన వద్ద ఉంచుకోకుండా వెంటనే పెట్రోల్ బంకు యాజమాన్యానికి అప్పగించారు. పోగొట్టుకున్న వ్యక్తికి నగదును తిరిగి అందజేయాలనే ఉద్దేశంతో బంకు యాజమాన్యం కూడా బాధ్యతగా వ్యవహరించింది. బాధితులు పెట్రోల్ బంకు వద్దకు వచ్చి జరిగిన విషయాన్ని బంకు యాజమాన్యం కు వివరించాడు ఈ క్రమంలో గురువారం పెట్రోల్ బంకు యాజమాన్యం సమక్షంలో రిపోర్టర్ లింగయ్య చేతుల మీదుగా రూ.6 వేల నగదును బాధితుడు రాంబాబుకు తిరిగి అందజేశారు. పోగొట్టుకున్న డబ్బు తిరిగి అందడంతో రాంబాబు సంతోషం వ్యక్తం చేశారు. తన కష్టాన్ని అర్థం చేసుకుని నగదును తిరిగి అందించడంలో సహకరించిన రిపోర్టర్ లింగయ్యకు, పెట్రోల్ బంకు యాజమాన్యానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

డబ్బు సంపాదించడం కంటే.. ఎదుటివారి కష్టాన్ని గుర్తించి తిరిగి అందించడం గొప్ప గుణమని ఈ ఘటన చాటిచెప్పింది. నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం!

రిపోర్టర్ లింగయ్య

విజయవాడ :పెన్ పవర్, అక్టోబర్, 29,
ఒకవైపు తుఫాను ప్రభావం.. మరోవైపు కూలి పనులు చేసుకుంటేనే కుటుంబాన్ని పోషించుకునే పరిస్థితి.. అలాంటి సమయంలో కష్టపడి సంపాదించిన నగదు చేతి నుంచి జారిపోతే ఆ బాధ వర్ణనాతీతం. అయితే, పోగొట్టుకున్న డబ్బు తిరిగి చేతికి అందడంతో ఆ నిరుపేద కూలీ ముఖంలో ఆనందం వెల్లివిరిసింది. తనకు దొరికిన నగదును సొంతం చేసుకోవాలనే ఆలోచన చేయకుండా బాధ్యతగా వ్యవహరించిన రిపోర్టర్ నిజాయితీని పలువురి ప్రశాంశించారు.
ఆర్నబ్ తుఫాను ప్రభావంతో మచిలీపట్నంలో వర్షాలు కురిసిన నేపథ్యంలో, వర్షం తగ్గిన సమయంలోనూ కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న రాంబాబు అనే వ్యక్తి రెండు రోజులు చేసిన పని కూలి తీసుకుని తన ద్విచక్ర వాహనంలో పెట్రోల్ నింపించుకునేందుకు రెవెన్యూ పెట్రోల్ బంకు వద్దకు వెళ్లాడు. పెట్రోల్ నింపించుకుని తిరిగి వెళ్తున్న క్రమంలో ఆయన వద్ద ఉన్న రూ.6 వేల నగదు పొరపాటున జారి పడిపోయాయి. తన వద్ద ఉన్న డబ్బులు పోవడంతో బాధితుడు ఆందోళన చెందాడు.
ఇదే సమయంలో పెట్రోల్ కోసం బంకు వద్దకు వెళ్లిన రిపోర్టర్ లింగయ్యకు ఆ నగదు కనిపించింది. ఆ డబ్బు ఎవరో కష్టపడి సంపాదించినదని భావించిన ఆయన, నగదును తన వద్ద ఉంచుకోకుండా వెంటనే పెట్రోల్ బంకు యాజమాన్యానికి అప్పగించారు. పోగొట్టుకున్న వ్యక్తికి నగదును తిరిగి అందజేయాలనే ఉద్దేశంతో బంకు యాజమాన్యం కూడా బాధ్యతగా వ్యవహరించింది. బాధితులు పెట్రోల్ బంకు వద్దకు వచ్చి జరిగిన విషయాన్ని బంకు యాజమాన్యం కు వివరించాడు ఈ క్రమంలో గురువారం పెట్రోల్ బంకు యాజమాన్యం సమక్షంలో రిపోర్టర్ లింగయ్య చేతుల మీదుగా రూ.6 వేల నగదును బాధితుడు రాంబాబుకు తిరిగి అందజేశారు. పోగొట్టుకున్న డబ్బు తిరిగి అందడంతో రాంబాబు సంతోషం వ్యక్తం చేశారు. తన కష్టాన్ని అర్థం చేసుకుని నగదును తిరిగి అందించడంలో సహకరించిన రిపోర్టర్ లింగయ్యకు, పెట్రోల్ బంకు యాజమాన్యానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.
డబ్బు సంపాదించడం కంటే.. ఎదుటివారి కష్టాన్ని గుర్తించి తిరిగి అందించడం గొప్ప గుణమని ఈ ఘటన చాటిచెప్పింది.

చీరాల మున్సిపాలిటీలో కూటమి అభ్యర్థులను గెలిపించండి

అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే కూటమి విజయం అవసరం: మద్దులూరి గౌరీ అమర్నాథ్

చీరాల, అక్టోబర్ 29 (పెన్ పవర్):

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పట్టణంలోని ప్రతి వార్డుకూ చేరాలంటే రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని చీరాల నియోజకవర్గ యువ నాయకులు మద్దులూరి గౌరీ అమర్నాథ్ పిలుపునిచ్చారు.

చీరాల మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థి హానీ స్పందన విజయమే లక్ష్యంగా, 28వ వార్డు కూటమి అభ్యర్థి మల్లెల సుప్రజ, 31వ వార్డు అభ్యర్థి మల్లేశ్వరి తరఫున నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డుల్లో ఇంటింటికీ తిరుగుతూ స్థానిక ప్రజలను కలిసి కూటమి అభ్యర్థులకు మద్దతు తెలపాలని కోరారు.

అభివృద్ధి, సంక్షేమం నిరాటంకంగా కొనసాగాలి

ఈ సందర్భంగా గౌరీ అమర్నాథ్ మాట్లాడుతూ.. 'చెప్పాం.. చేస్తున్నాం' అనే నినాదంతో, ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్నామన్న ఆత్మవిశ్వాసంతో కూటమి ప్రభుత్వం ప్రజల ముందుకు వస్తోందని పేర్కొన్నారు. చీరాల మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు నిరాటంకంగా కొనసాగాలంటే మున్సిపాలిటీలో కూటమి విజయం సాధించడం అవసరమని అన్నారు.

చీరాల అభివృద్ధికి కూటమి గెలుపే కీలకం

స్థానిక నాయకులు మాట్లాడుతూ.. చీరాల పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడంతో పాటు ప్రశాంతమైన, సుందరమైన పట్టణంగా రూపుదిద్దుకోవాలంటే కూటమి అభ్యర్థుల గెలుపు కీలకమని తెలిపారు. ఎమ్మెల్యే ఎం.ఎం. కొండయ్య నాయకత్వంలో చీరాల మున్సిపాలిటీలో చైర్‌పర్సన్ స్థానంతో పాటు అత్యధిక కౌన్సిలర్ స్థానాలను కూటమి కైవసం చేసుకుంటుందనే ధీమా వ్యక్తం చేశారు.

కార్యకర్తల నినాదాలు, ప్రజల హర్షధ్వానాల మధ్య ఎన్నికల ప్రచారం ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు, కూటమి మిత్రపక్షాల నాయకులు, మహిళా నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అభివృద్ధిని అడ్డుకుంటున్న వైసీపీని ఇంటికి పంపాలి, కార్పొరేటర్ అభ్యర్థి ముప్పవరపు భారతి

గుంటూరు, పెన్ పవర్, అక్టోబర్, 29,

ఈరోజు గుంటూరు కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గుంటూరు కార్పొరేషన్ మేయర్ అభ్యర్థి లక్ష్మీ అపర్ణ మరియు 69వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి ముప్పవరపు భారతి 68వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి వంగర ఏడుకొండలు 72 డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి ఆనందు, తెలుగుదేశం పార్టీ జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుసుకొని కూటమి అభ్యర్థులను బలపరచాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ."గత వైసీపీ పాలనలో అభివృద్ధి కుంటుపడింది.. ప్రజా సమస్యలు పట్టించుకోని పాలనకు ప్రజలు ఇప్పటికే బుద్ధి చెప్పారు. మళ్లీ అలాంటి పరిస్థితులు రాకుండా గుంటూరు కార్పొరేషన్ అభివృద్ధికి కూటమికి బలమైన మద్దతు ఇవ్వాలి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు చేరువగా పాలన అందిస్తోంది. ఈ అభివృద్ధి కొనసాగాలంటే కార్పొరేషన్ లో మేయర్ కూడా కూటమి బలపడాలి. 69వ డివిజన్ లో కూటమి అభ్యర్థి ముప్పవరపు భారతి 68వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి వంగర ఏడుకొండలు 72 డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి ఆనందు నీ అఖండ మెజార్టీతో గెలిపించడంతో పాటు, మేయర్ అభ్యర్థి లక్ష్మీ అపర్ణ కోవెలమూడి అండగా నిలవాలి. వైసీపీని తిరస్కరించి, ఒణూ అభ్యర్థులకు ఘన విజయం అందించి, గుంటూరు అభివృద్ధికి ప్రజలు తమ తీర్పు ఇవ్వాలి" అని జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొని మాజీ కార్పొరేటర్ గోళ్ళ ప్రభాకర్, 69వ డివిజన్ అధ్యక్షులు మొహమ్మద్ రఫీ. జనసేన69వ డివిజన్ అధ్యక్షులు గా జుల రమేష్, బిజెపి 69 వ డివిజన్ అధ్యక్షులు లక్ష్మణ్, 39వ బూత్ ఇన్చార్జి కోటపాటి ప్రభాకర్, యూనిట్ ఇన్చార్జి కస్తూరి సైదులు, తెలుగు యువత నాయకులు తేజ, సోషల్ మీడియా ఇన్చార్జి సాగిరి వెంకట్, కూటమి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

ప్రజా సమస్యల పరిష్కారమే నా ప్రధాన లక్ష్యం

43వ డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా: బీజేపీ అభ్యర్థి రంగావఝ్జుల గాయత్రి

గుంటూరు: పెన్ పవర్, అక్టోబర్, 29,

43వ డివిజన్ టీడీపీ--జనసేన బలపరిచిన బీజేపీ అభ్యర్థి రంగావఝ్జుల గాయత్రి గురువారం చంద్రయ్య నగర్, పొట్టి శ్రీరాములు నగర్ ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలను కలుసుకుంటూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గాయత్రి మాట్లాడుతూ.. ప్రచారంలో ప్రజల నుంచి అనూహ్య మద్దతు లభిస్తోందని, స్థానిక సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుంటున్నానని తెలిపారు. ముఖ్యంగా డ్రైనేజీ సమస్యలు, దోమల బెడద, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, వీధి కుక్కల సమస్యలపై ప్రజలు తన దృష్టికి తీసుకొచ్చారని పేర్కొన్నారు. కార్పొరేటర్‌గా తనకు అవకాశం కల్పిస్తే ఈ సమస్యల పరిష్కారానికి కచ్చితంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నాయకత్వంలో గుంటూరు నగరంలో వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో నగరంలో పలు రైల్వే ఓవర్ బ్రిడ్జిల నిర్మాణాలు చేపడుతున్నారని, రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం అనేక విధాలుగా సహకరిస్తోందని వివరించారు. విద్యావంతురాలిగా 43వ డివిజన్‌ను ఆదర్శవంతమైన డివిజన్‌గా తీర్చిదిద్ది, మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే తన లక్ష్యమని గాయత్రి పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో కార్పొరేటర్ అభ్యర్థిగా తనకు కమలం గుర్తుపై, మేయర్ అభ్యర్థి కోవెలమూడి లక్ష్మీ అపర్ణకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో రామినేని రవీంద్ర, లక్ష్మయ్య, ధారా అంబేద్కర్, దర్శనపు శ్రీనివాస్, మన్నవ హనుమ ప్రసాద్, వెలగలేటి గంగాధర్, హరి పావని, మన్నవ అరుణ, భూలక్ష్మి, సంధ్య తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సోరియాసిస్‌పై అపోహలు వీడాలి.. స్ట్రోక్ లక్షణాలు గుర్తించి సత్వర చికిత్స పొందాలి

డాక్టర్ దాసరి చంద్రశేఖర్

పర్చూరు, అక్టోబర్ 29 (పెన్ పవర్):

సోరియాసిస్ అంటువ్యాధి కాదని, బాధితుల పట్ల సామాజిక వివక్ష చూపడం తగదని, అదే విధంగా పక్షవాతం (స్ట్రోక్) లక్షణాలు కనిపించినప్పుడు ఏమాత్రం ఆలస్యం చేయకుండా సత్వర వైద్య చికిత్స అందించాలని ఉప్పుటూరు ప్రభుత్వ హోమియో వైద్యులు డాక్టర్ దాసరి చంద్రశేఖర్ సూచించారు. గురువారం ఉదయం ఉప్పుటూరు పంచాయతీ కార్యాలయం వద్ద ప్రపంచ సోరియాసిస్ దినోత్సవం, ప్రపంచ స్ట్రోక్ దినోత్సవాల సందర్భంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

సోరియాసిస్‌పై అపోహలు వీడాలి

సోరియాసిస్ అనేది దీర్ఘకాలిక చర్మవ్యాధి అని, ఇది ఒకరి నుంచి మరొకరికి తాకడం ద్వారా వ్యాపించదని డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. శరీరంలోని రోగనిరోధక వ్యవస్థలో ఏర్పడే మార్పుల కారణంగా చర్మ కణాల పెరుగుదల వేగవంతమై, చర్మంపై ఎర్రటి మచ్చలు, వెండి రంగు పొలుసుల వంటి లక్షణాలు కనిపిస్తాయని వివరించారు. చర్మంపై మచ్చలు ఉన్నాయనే కారణంతో బాధితులను చిన్నచూపు చూడటం, సామాజికంగా దూరం పెట్టడం సరికాదన్నారు. ఇలాంటి వివక్ష వల్ల వారు మానసిక ఒత్తిడి, కుంగుబాటుకు గురయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించి తగిన చికిత్స పొందాలని, వైద్యుల సూచనలు, జీవనశైలి మార్పులతో వ్యాధిని నియంత్రించుకోవచ్చని తెలిపారు. హోమియోపతిలోనూచికిత్సా విధానాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొంటూ, తగిన వైద్య సలహా తీసుకోవాలని సూచించారు. స్ట్రోక్ వస్తే ప్రతి నిమిషం కీలకంమెదడుకు రక్త సరఫరా నిలిచిపోవడం లేదా రక్తనాళంలో రక్తం గడ్డకట్టడం వల్ల స్ట్రోక్ సంభవిస్తుందని డాక్టర్ చంద్రశేఖర్ వివరించారు. ముఖం ఒకవైపు వంకరగా మారడం, చేతులు లేదా కాళ్లలో బలహీనత, మాట తడబడటం, చూపు మందగించడం, శరీర సమతుల్యత కోల్పోవడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే అత్యవసర వైద్య సహాయం పొందాలని సూచించారు. స్ట్రోక్ వచ్చినప్పుడు ప్రతి నిమిషం విలువైనదేనని, సకాలంలో చికిత్స అందితే ప్రాణాపాయం, దీర్ఘకాలిక వైకల్య ప్రమాదాన్ని తగ్గించవచ్చని తెలిపారు. అధిక రక్తపోటు, మధుమేహం నియంత్రణలోలేకపోవడం, ధూమపానం, మద్యపానం, అధిక ఒత్తిడి వంటి అంశాలు స్ట్రోక్ ముప్పును పెంచుతాయని చెప్పారు. మెదడు ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పౌష్టికాహారం తీసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, నడక వంటి శారీరక కార్యకలాపాలకు ప్రాధాన్యమివ్వడం, ఒత్తిడిని తగ్గించుకోవడం అవసరమన్నారు. ప్రజలు ఈ రెండు ఆరోగ్య సమస్యలపై అవగాహన పెంచుకొని, అపోహలకు దూరంగా ఉండాలని కోరారు.

ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవకురాలు కె. నాగరాజా, వైద్యశాలకు వచ్చిన రోగులు పాల్గొన్నారు.

జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోస్టల్ బ్యాలెట్ కేంద్రాలు ఏర్పాటు

ఈ నెల 30, 31 తేదీల్లో ఓటు వేసేందుకు అవకాశం

గుంటూరు,పెన్ పవర్,అక్టోబర్ 29:

జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులుతమఓటుహక్కునువినియోగించుకునేందుకు ఈ నెల 30, 31 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సి.ఎం. సాయికాంత్ వర్మ తెలిపారు. ప్రతి మండలంలో మండల పరిషత్ కార్యాలయంలో ఈకేంద్రాలుఅందుబాటులోఉంటాయనివెల్లడించారు.గ ంరువారం కలెక్టరేట్‌లో ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసేందుకు వచ్చే ఉద్యోగులు ఓటరు గుర్తింపు కార్డు, ఎన్నికల విధుల కేటాయింపు ఉత్తర్వులను తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు. కేంద్రాల్లో హెల్ప్‌డెస్క్‌లతో పాటు పత్రాల ధ్రువీకరణకు గెజిటెడ్ అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు.ఎన్నికల సామగ్రిని రూట్ల వారీగా పంపిణీ చేయాలని, ఎన్నికల సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల్లో రాత్రి బస చేసే సిబ్బందికి అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు.గుంటూరు నగరపాలక సంస్థ ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాన్ని ఆంధ్రా ముస్లిం కళాశాలలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్ట్రాంగ్ రూమ్, రిసెప్షన్, కౌంటింగ్ కేంద్రాలను ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. తెనాలి పురపాలక సంఘానికి సంబంధించి పంపిణీ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్, రిసెప్షన్, కౌంటింగ్ కేంద్రాలను వి.ఎస్.ఆర్. కళాశాలలో ఏర్పాటు చేసినట్లు వివరించారు.మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నవంబర్ 1న, ఓట్ల లెక్కింపు నవంబర్ 3న జరుగుతుందని తెలిపారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్ నవంబర్ 5న, కౌంటింగ్ నవంబర్ 7న నిర్వహించనున్నట్లు చెప్పారు. ఫొటో ఓటరు స్లిప్పుల పంపిణీని నవంబర్ 2 నాటికి పూర్తి చేసి, 3వ తేదీ నాటికి మార్క్డ్ కాపీలను సిద్ధం చేయాలని ఆదేశించారు.గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో 596 పోలింగ్ కేంద్రాలు ఉండగా, 207 కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు కమిషనర్ కె. మయూర్ అశోక్ తెలిపారు. ఫొటో ఓటరు స్లిప్పుల పంపిణీ 75 శాతం పూర్తయిందని వెల్లడించారు.

తెనాలి పురపాలక సంఘం పరిధిలో ఫొటో ఓటరు స్లిప్పుల పంపిణీ 83 శాతం పూర్తయినట్లు కమిషనర్ జె. రామ అప్పల నాయుడు తెలిపారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.ఎస్.కె. ఖాజావలి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి. జ్యోతి బసు, జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

సరస్ సందడి.. మరో రెండు రోజులే

జాతీయ సరస్ మేళాను సందర్శించండి.. కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ

విజయవాడ, పెన్ పవర్, అక్టోబర్, 29,

పున్నమి ఘాట్‌లో నిర్వహిస్తున్న జాతీయ సరస్ మేళా సందడిమరోరెండురోజులు మాత్రమే కొనసాగనుంది. ఈ నెల 31వ తేదీతో మేళా ముగియనున్న నేపథ్యంలో ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ కోరారు.అర్నబ్ తుపాను కారణంగా ఈ నెల 28న తాత్కాలికంగా మూతపడిన సరస్ మేళా గురువారం తిరిగి ప్రారంభమైంది. దీంతో సందర్శకులతో మేళా ప్రాంగణం సందడిగా మారింది.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ సరస్ మేళాను సందర్శించి, వివిధ రాష్ట్రాలకు చెందిన లఖ్‌పతి దీదీల స్టాళ్లను పరిశీలించారు. మహిళలతో మాట్లాడి, ఉత్పత్తుల అమ్మకాలు, సందర్శకుల

స్పందన గురించి తెలుసుకున్నారు.వివిధ రాష్ట్రాల స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేసిన హస్తకళా వస్తువులు, సంప్రదాయకళాకృతులు, వస్త్రాలు,గృహోపకరణాలు,ప్రాంతీయప్రత్యేకతలనుచాటిచెప్పేఉత్పత్తులుసందర్శకులనుఆకట్టుకుంటున్నాయని కలెక్టర్ తెలిపారు.మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను కొనుగోలు చేయడం ద్వారా గ్రామీణ మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం లభిస్తుందని, వారి ఆర్థిక స్వావలంబనకు ప్రజలు తోడ్పడాలని పిలుపునిచ్చారు.

చివరి రెండు రోజుల్లో ప్రత్యేక ఆఫర్లు, విభిన్న ఉత్పత్తులతో సందర్శకులకు సరస్ మేళా ఆహ్వానం పలుకుతోందని, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమకు నచ్చిన ఉత్పత్తులను కొనుగోలు చేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సెర్ప్ డైరెక్టర్ చక్రవర్తి, ఎన్టీఆర్ జిల్లా డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఏఎన్‌వీ నాంచారరావు తదితరులు పాల్గొన్నారు.

వేటపాలెం--4 ఎంపీటీసీ అభ్యర్థి విజయలక్ష్మి ప్రచార కరపత్రాలు ఆవిష్కరణ

సైకిల్, గాజు గ్లాస్ గుర్తులకు ఓటేయాలని కూటమి నేతల విజ్ఞప్తి

వేటపాలెం, అక్టోబర్ 29 (పెన్ పవర్) :

వేటపాలెం మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. ఇందులో భాగంగా జనసేన పార్టీ వేటపాలెం--4 ఎంపీటీసీ అభ్యర్థి తన్నీరు విజయలక్ష్మి ఎన్నికల ప్రచార కరపత్రాలను గురువారం మండల కేంద్రంలోని రోటరీ క్లబ్ సమీపంలో రాష్ట్ర వడ్డెర డైరెక్టర్ అంజమ్మ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.కరపత్రాల ఆవిష్కరణ అనంతరం కూటమి నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు మద్దతు తెలిపి విజయానికి సహకరించాలని కోరారు.

టీడీపీ మండల అధ్యక్షుడు గుత్తి సీతారామాంజనేయులు మాట్లాడుతూ వేటపాలెం మండల జడ్పీటీసీ కూటమి అభ్యర్థి నాసిక

వీరభద్రయ్యను సైకిల్ గుర్తుపై, వేటపాలెం--4 ఎంపీటీసీ జనసేన అభ్యర్థి తన్నీరు విజయలక్ష్మిని గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అభ్యర్థి నాసిక వీరభద్రయ్య, నియోజకవర్గ యువజన అధ్యక్షుడు బాలకృష్ణ, మండల యువజన అధ్యక్షుడు కొత్త నాగు తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల భద్రతకు 'సమర్థ్' యాప్ కీలకం

పోలీస్ బలగాల సమన్వయం, సమాచార చేరవేతకు సాంకేతిక పరిష్కారం

చీరాల, అక్టోబర్ 29 (పెన్ పవర్):

స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీస్ శాఖ సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింతగా వినియోగించుకుంటోందని బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ తెలిపారు. ఎన్నికల సమయంలోపోలీస్‌బలగాల సమన్వయం, సమస్యాత్మక ప్రాంతాల పర్యవేక్షణ, అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందనకు 'సమర్థ్' మొబైల్ యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

గురువారం చీరాల వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో సమర్థ్ మొబైల్ యాప్‌ను ప్రారంభించి, దాని పోస్టర్‌ను ఎస్పీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యాప్ పనితీరు, వినియోగం, అందులోని ప్రత్యేక సదుపాయాలను పోలీస్ అధికారులకు వివరించారు.

అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన స్పందన

ఎన్నికల విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బంది కదలికలను పర్యవేక్షించడంతోపాటు,సమస్యలుతలెత్తేఅవకాశమున్న ప్రాంతాలను గుర్తించి అవసరమైన చోట అదనపు బలగాలనుమోహరించేందుకుఈయాప్‌దోహదపడుతుందని ఎస్పీ వివరించారు. గూగుల్ మ్యాప్స్ ఆధారంగా అధికారులు, సిబ్బంది లొకేషన్ వివరాలను పరిశీలించే

అవకాశం ఉండటంతో పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లను సమర్థవంతంగా పర్యవేక్షించవచ్చన్నారు. ఏదైనా ప్రాంతంలో శాంతిభద్రతల సమస్య ఏర్పడితే మొబైల్ పెట్రోలింగ్ పార్టీలు, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ బృందాలను త్వరితగతిన అక్కడికి పంపేందుకు వీలుంటుందని తెలిపారు. యాప్‌లోని ఎస్‌ఓఎస్‌సదుపాయంద్వారా అత్యవసర సమాచారాన్ని సంబంధిత అధికారులకు చేరవేసి, సమన్వయంతో చర్యలు చేపట్టవచ్చున్నారు.

ఒకే వేదికపై పోలీస్ సమాచార వ్యవస్థ

జిల్లాలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బందికి ఒకేసారి నోటిఫికేషన్ల ద్వారా సమాచారం, ఆదేశాలు చేరవేయడం ఈ యాప్‌లోని ప్రధాన ప్రత్యేకత అని ఎస్పీ పేర్కొన్నారు. అధికారుల పేర్లు, మొబైల్ నంబర్లు అందుబాటులో ఉండటంతో అత్యవసర సమయాల్లో పరస్పర సంప్రదింపులు సులభతరమవుతాయని చెప్పారు. కంట్రోల్ రూమ్‌తో క్షేత్రస్థాయి సిబ్బంది మధ్య సమాచార మార్పిడి వేగవంతమై, ఎన్నికల విధుల నిర్వహణలో సమయం ఆదా అవుతుందన్నారు.

జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలోని ఐటీ విభాగం ఈ యాప్ పర్యవేక్షణలో కీలకంగా వ్యవహరిస్తుందని తెలిపారు. ఉన్నతాధికారులు, సెక్టార్ అధికారులు యాప్‌ను సమర్థవంతంగా వినియోగించడం ద్వారా బలగాల మోహరింపు, పోలింగ్ కేంద్రాల పర్యవేక్షణ, అత్యవసర పరిస్థితులపై స్పందన మరింత మెరుగుపడుతుందని వివరించారు.

ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టడంతో పాటు, ప్రజలకు భద్రతపై నమ్మకం కల్పించడమే పోలీస్ శాఖ లక్ష్యమని ఎస్పీ స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఎం.డి. మోయిన్, సీఐ సోమశేఖర్ తదితర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

కోటప్పకొండలో తారాస్థాయికి చేరిన అర్చకుల వివాదం..

లంచాలు తిని అనర్హులకు ఉద్యోగాలంటూ తీవ్ర ఆరోపణలు!

ఉన్నత అధికారులు వెంటనే జోక్యం చేసుకోకపోతే పుణ్యక్షేత్రం ప్రతిష్ట మసకబారుతుందని అర్చకుల ఆందోళన.

నరసరావుపేట, పెన్ పవర్ అక్టోబర్ 29:

పల్నాడు జిల్లా ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కోటప్పకొండలో వివాదాలు తారాస్థాయికి చేరాయి. ఆలయంలో నిబంధనలకు విరుద్ధంగా, లంచాలు చేతులు మారాకే అర్హత లేని వ్యక్తులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారంటూ గురువారం ఆలయ అర్చకులలో ఒక వర్గం తీవ్ర ఆరోపణలు గుప్పించింది. ఈ పరిణామాలు స్థానికంగా మరియు భక్తులలో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. అర్చకులు మరియు సిబ్బంది నియామకాల్లో పారదర్శకత లోపించిందని, అక్రమాలకు పాల్పడిన వారిపై తక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. దేవుని సన్నిధిలో ఇలాంటి అక్రమాలు చోటుచేసుకోవడం ఆలయ పవిత్రతకే ముప్పుగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా దేవాదాయ శాఖ ఉన్నత స్థాయి అధికారులు స్పందించి, ఈ నియామకాలపై సమగ్ర విచారణ జరపాలని... లేనిపక్షంలో కోటప్పకొండ ఆలయ ప్రతిష్ట మరింత దిగజారిపోయే ప్రమాదం ఉందని అర్చకులు హెచ్చరిస్తున్నారు.

మున్సిపల్ ఎన్నికల్లో నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోండి:

పల్నాడు జిల్లా ఎస్పీ జగదీష్ అదహాల్లి

నరసరావుపేట, పెన్ పవర్ అక్టోబర్ 29:

పల్నాడు జిల్లాలో నవంబర్ 1న జరగనున్న నాలుగు మున్సిపాలిటీల ఎన్నికల్లో ప్రజలు ఎలాంటి భయం, ఒత్తిడి, ప్రలోభాలకు లోనుకాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ జగదీష్ అదహాల్లి పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ గురువారం మీడియా సమావేశంలో అయన మాట్లాడుతూ, ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరిగేందుకు పటిష్ఠ బందోబస్తుతో పాటు ప్రత్యేక బలగాలను మోహరించినట్లు తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు, స్ట్రాంగ్ రూమ్‌ల భద్రతను స్వయంగా పర్యవేక్షించిన ఆయన, ఎన్నికల కోడ్ ఉల్లంఘించినా, ఓటర్లను బెదిరించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అక్టోబర్ 30 సాయంత్రం 5 గంటల నుంచి నవంబర్ 2 ఉదయం వరకు మద్యం విక్రయాలు పూర్తిగా నిలిపివేయాలని ఆదేశించారు. లాడ్జీలలో కొత్త లేదా అనుమానాస్పద వ్యక్తులు ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని యజమానులకు సూచించారు. ఏవైనా అవాంఛనీయ ఘటనలు జరిగితే వెంటనే పోలీసులను ఆశ్రయించాలని కోరారు.

పేట మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి విడుదల రజిని ఫైర్

కూటమి ప్రభుత్వ అరాచకాలకు ప్రజలే బుద్ధి చెబుతారు

చిలకలూరిపేట , పెన్ పవర్, అక్టోబర్ 29 :

చిలకలూరిపేట మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున మాజీ మంత్రి విడుదల రజిని విస్తృతంగా పర్యటించారు. వార్డుల్లోని వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ అభ్యర్థుల తరఫున ప్రచారం నిర్వహించిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వ వైఖరిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

చిలకలూరిపేట పట్టణంలో గతంలో ఎన్నడూ లేని విధంగా రౌడీయిజం, గుండాయిజం సంస్కృతిని ప్రవేశపెట్టారని విడుదల రజిని ఆరోపించారు. నామినేషన్ల విత్‌డ్రాల సమయంలో అర్ధరాత్రి వరకు అభ్యర్థులను బెదిరించి, ఊరు విడిచి వెళ్లాలని ఒత్తిడి తెచ్చి అప్రజాస్వామికంగా వ్యవహరించారని మండిపడ్డారు. ప్రజాతీర్పుతో సంబంధం లేకుండా

కేవలం దౌర్జన్యాలతోనే గెలవాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో కూటమి పాలనపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీల్లో ఒక్కటి కూడా సక్రమంగా అమలు చేయలేదని విమర్శించారు. ఆడబిడ్డ నిధి, ఉచిత గ్యాస్ సిలిండర్లు, కొత్త పెన్షన్లు, రైతులకు సంక్షేమం, ఆరోగ్యశ్రీ వంటి పథకాలను నిర్వీర్యం చేసి అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని ధ్వజమెత్తారు. ఉచిత బస్సు ప్రయాణం విషయంలో కూడా మహిళలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.

వైఎస్సార్‌సీపీ గెలుపు ఖాయం: ఎన్నికలను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహిస్తే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

అరాచకాలకు పాల్పడుతోందని, ప్రజలంతా ఇదంతా గమనిస్తున్నారని చెప్పారు. గతంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అందించిన సంక్షేమం, అభివృద్ధిని గుర్తుంచుకొని, పట్టణ ఓటర్లంతా 'ఫ్యాన్' గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను ఆశీర్వదించాలని రజిని తెలిపారు.

కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో అపూర్వమైన ఆదరణ: మాజీ మంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావుకూటమి పాలనలోనే రాష్ట్రానికి భవిష్యత్తు

చిలకలూరిపేట , పెన్ పవర్, అక్టోబర్ 29 :

చిలకలూరిపేట పట్టణంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు మీడియాతో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వానికి ప్రజల నుంచి అనూహ్యమైన, బ్రహ్మాండమైన స్పందన లభిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఎక్కడికి వెళ్లినా ప్రజలు అపూర్వ స్వాగతం పలుకుతున్నారని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలన పట్ల పూర్తి సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

వైసీపీకి అభ్యర్థులే దొరకని పరిస్థితి

గత ఐదేళ్ల వైసిపి పాలనలోని అరాచకాలు, అభివృద్ధి లేమి కారణంగా ప్రజలు ఆ పార్టీని పూర్తిగా తిరస్కరించారని పుల్లారావు విమర్శించారు. వైకాపా విధానాలు నచ్చక ప్రజలు ఆ పార్టీకి దూరంగా ఉన్నారని, కనీసం నామినేషన్ వేసిన అభ్యర్థులు సైతం భయపడి ప్రచారానికి రావడం మానేశారని ఎద్దేవా చేశారు. చిలకలూరిపేట మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి షేక్ కరీముల్లాతో పాటు పలువురు వైకాపా కౌన్సిలర్ అభ్యర్థులు అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీలో చేరడం కూటమి ప్రభుత్వ విశ్వసనీయతకు నిదర్శనమని పేర్కొన్నారు.

సంక్షేమం -- అభివృద్ధే లక్ష్యంగా పాలన

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీల అమలును వేగవంతం చేసిందని పుల్లారావు వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పెన్షన్ల పెంపు, తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం (స్త్రీ శక్తి పథకం), ఏటా మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, అన్నదాత సుఖీభవ, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ వంటి పథకాలతో ప్రజల్లో పూర్తి భరోసా కల్పించామన్నారు. గత ప్రభుత్వం చెత్తపై పన్నులు వేసి, గుంతల రోడ్లను వదిలేస్తే.. కూటమి ప్రభుత్వం చెత్త పన్ను రద్దు చేసి, రోడ్లను అద్దంలా తీర్చిదిద్దుతోందని తెలిపారు.

రూ. 350 కోట్లతో చిలకలూరిపేట సమగ్ర అభివృద్ధి

చిలకలూరిపేట పట్టణాన్ని సుమారు రూ. 350 కోట్ల నిధులతో సమగ్రంగా అభివృద్ధి చేయబోతున్నామని పుల్లారావు ప్రకటించారు. రాబోయే 50 ఏళ్ల వరకు పట్టణంలో ఎలాంటి తాగునీటి సమస్య లేకుండా శాశ్వత పరిష్కారం చూపిస్తున్నామన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నారా లోకేష్ నేతృత్వంలో రాష్ట్రంలో పెట్టుబడులు, సంక్షేమం జోడెడ్లలా సాగుతున్నాయని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి విజయదుందుభి మోగించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హిమాన్షు శుక్ల

పెన్ పవర్, అక్టోబర్ 29 :

జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలను సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు.

గురువారం ఉదయం నెల్లూరు నగరంలోని డీకేడబ్ల్యూ కళాశాలలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లను కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మున్సిపల్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని, పోటీలో ఉన్న అభ్యర్థుల వివరాలను కూడా ప్రకటించినట్లు తెలిపారు. నవంబర్ 1వ తేదీన మున్సిపల్ ఎన్నికల పోలింగ్, నవంబర్ 3వ తేదీన ఓట్ల లెక్కింపు నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు వేగంగా పూర్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే నవంబర్ 5వ తేదీన ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు పోలింగ్, నవంబర్ 7వ తేదీన ఓట్ల లెక్కింపు నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సమాయత్తమవుతోందని వెల్లడించారు.

ఎన్నికల నిర్వహణలో జిల్లా స్థాయి అధికారులు సమర్థవంతంగా విధులు నిర్వర్తిస్తున్నారని,

రాత్రింబవళ్లు కష్టపడి తమకు కేటాయించిన బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తున్న అధికారులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తున్నట్లు వివరించారు.

నవంబర్ 1వ తేదీన జిల్లాలో వర్షాలు కురిసే అవకాశం ఉందన్న హెచ్చరిక నేపథ్యంలో, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నందన్, సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.

తుఫాను బాధితులకు సహాయక చర్యలు వేగవంతం చేయాలి

- 68 చెరువుల వద్ద నిరంతర పర్యవేక్షణ..

విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు చర్యలు

రంపచోడవరం (పోలవరం బ్యూరో)పెన్ పవర్, అక్టోబర్ 29: అర్నబ్ తుఫాను ప్రభావంతో జిల్లాలో దెబ్బతిన్న మౌలిక సదుపాయాల పునరుద్ధరణ, బాధిత కుటుంబాలకు సహాయక చర్యలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో హెచ్చరిక స్థాయిలో గుర్తించిన 68 చిన్న నీటిపారుదల చెరువుల వద్ద నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, విద్యుత్ సరఫరా పునరుద్ధరణతో పాటు అత్యవసర సేవలకు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

పొట్లవాడ వంతెన పరిస్థితిపై సమీక్ష

మారేడుమిల్లి మండలం పొట్లవాడ గ్రామానికి వెళ్లే మార్గంలో వంతెన కొట్టుకుపోయిన నేపథ్యంలో గ్రామానికి రాకపోకలు, ప్రత్యామ్నాయ మార్గాల అందుబాటు, ప్రజలకు కల్పించాల్సిన సౌకర్యాలపై కలెక్టర్ సమీక్షించారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

తుఫాను కారణంగా టెలికాం టవర్లకు ఎదురైన సమస్యలను గుర్తించి, మొబైల్ నెట్‌వర్క్ సేవలకు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అత్యవసర సేవలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని స్పష్టం చేశారు.

విపత్తు సహాయక సామగ్రి సిద్ధంగా ఉంచాలి

తుఫాను సహాయక చర్యల కోసం ప్రతి మండలానికి కేటాయించిన వర్షపు కోట్లు, టార్చిలైట్లు, చేతితో పట్టుకునే మైకులు, జలనిరోధక పరదాలను తహసీల్దార్లు తమ ఆధీనంలో భద్రపరచాలని కలెక్టర్ ఆదేశించారు. తహసీల్దార్ కార్యాలయంలోని సీనియర్ అసిస్టెంట్‌కు ఈ సామగ్రి సంరక్షణ బాధ్యతలు అప్పగించి, భవిష్యత్తులో విపత్తులు సంభవించినప్పుడు తక్షణమే వినియోగించేలా సిద్ధంగా ఉంచాలని సూచించారు.

రంపచోడవరం డివిజన్‌లోని మండలాలకు సహాయక సామగ్రి పంపిణీ పూర్తయిందని, చింతూరు డివిజన్‌లోని మండలాలకు మరుసటి రోజు ఉదయం పంపిణీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

68 చెరువుల వద్ద అప్రమత్తంగా ఉండాలి

జిల్లాలో మొత్తం 428 చిన్న నీటిపారుదల చెరువులు ఉండగా, గత 48 గంటల వర్షపాతం, తదుపరి 24 గంటల వర్ష సూచన ఆధారంగా 68 చెరువులను హెచ్చరిక స్థాయిలో గుర్తించినట్లు కలెక్టర్ తెలిపారు. ఆయా చెరువుల వద్ద గ్రామ రెవెన్యూ అధికారులను నియమించి నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు.

సబ్ కలెక్టర్లు వ్యక్తిగతంగా పరిస్థితులను సమీక్షించాలని, నీటిమట్టాలు, చెరువుల కట్టల స్థితిగతులపై నీటిపారుదల శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తుఫాను అనంతర పరిస్థితుల్లో ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, సహాయక చర్యలు, విద్యుత్ సరఫరా పునరుద్ధరణ, నీటిపారుదల వనరుల పర్యవేక్షణలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు అవసరమైన సేవలను అందించాలని జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ ఆదేశించారు.

పోలవరం జిల్లాలో 46,211 మందికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు

- అక్టోబర్ 30న పంపిణీకి రూ.19.37 కోట్ల నిధులు విడుదల

- ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలి: పీడీ దాసరి రత్నకర్ రావు

రంపచోడవరం, (పోలవరం బ్యూరో) పెన్ పవర్, అక్టోబర్ 28: పోలవరం జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పథకం కింద అక్టోబర్ 30న 46,211 మంది లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం రూ.19,37,16,500 నిధులు విడుదల చేసినట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఏసెర్ప్) ప్రాజెక్ట్ డైరెక్టర్ దాసరి రత్నకర్ రావు తెలిపారు.

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి, ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ పింఛన్ల పంపిణీ చేపట్టాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కె. దినేష్ కుమార్ ఆదేశించినట్లు పేర్కొన్నారు. పంపిణీ ప్రక్రియలో పారదర్శకత పాటించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఎన్నికల నియమావళి ఉల్లంఘన జరగకుండా సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని సూచించినట్లు తెలిపారు.

జిల్లాలోని రెండు డివిజన్ల పరిధిలో 12 మండలాలకు



పింఛన్ల పంపిణీ కోసం నిధులు కేటాయించినట్లు వివరించారు. రంపచోడవరం డివిజన్‌లోని ఎనిమిది మండలాల్లో 28,335 మంది లబ్ధిదారులకు రూ.11,76,06,500, చింతూరు డివిజన్‌లోని నాలుగు మండలాల్లో 17,876 మంది లబ్ధిదారులకు రూ.7,61,10,000 విడుదల చేసినట్లు వెల్లడించారు.

రంపచోడవరం డివిజన్ వివరాలు

అడ్డతీగల మండలంలో 5,096 మందికి రూ.2,11,63,500, దేవీపట్నంలో 4,093 మందికి రూ.1,69,98,500, గంగవరంలో 3,726 మందికి రూ.1,56,49,500, గురుతేడు మండలంలో 1,318 మందికి రూ.54,16,000, మారేడుమిల్లిలో 1,848 మందికి రూ.76,66,000, రాజవొమ్మంగిలో 6,158 మందికి రూ.2,54,65,500, రంపచోడవరంలో 4,320 మందికి రూ.1,80,78,500, వై.రామవరం మండలంలో 1,776 మందికి రూ.71,69,000 కేటాయించారు.

చింతూరు డివిజన్ వివరాలు

భద్రాచలం మండలంలో 5,974 మందికి రూ.2,54,34,500, చింతూరులో 4,814 మందికి రూ.2,02,92,500, వీఆర్ పురంలో 3,350 మందికి రూ.1,43,73,000, కూనవరంలో 3,738 మందికి రూ.1,60,10,000 కేటాయించినట్లు పీడీ వివరించారు.

జిల్లావ్యాప్తంగా అర్హులైన లబ్ధిదారులకు అక్టోబర్ 30న పింఛన్లు అందేలా సంబంధిత అధికారులు సమన్వయంతో అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని దాసరి రత్నకర్ రావు తెలిపారు. ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా పంపిణీ ప్రక్రియ సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

జగిత్యాల్ నియోజకవర్గంలో పలువురుని పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

పెన్ పవర్,అక్టోబర్ 30

జగిత్యాల రూరల్ మండలం వంజరు పల్లి గ్రామంలో పుల్ల మల్లయ్యా కొడుకు వివాహ కార్యక్రమానికి హాజరైన వధూ వరులకు శుభా కాంక్షలు తెలిపి, గ్రామానికి చెందిన మోతుకు దశరతం తండ్రి మీనయ్య మరణించగావారికుటుంబసభ్యులనుపరామర్శించి, మోతుకురాజంమరణించగావారికుటుంబసభ్యులనుపరామర్శించినజగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ .

వెంట పాక్స్ చైర్మెన్ దామోదర్ రావు,సర్పంచులు గంగ మల్లయ్యా,ప్రకాష్ ,మాజీ ఎంపీటీసీ కూడుకల లక్ష్మణ్,మాజీ సర్పంచులు నరేష్ ,మల్లారెడ్డి ఏఎంసీ డైరెక్టర్ శ్రీకాంత్,మాజీ ఉప సర్పంచ్ హరీష్,తదితరులు వున్నారు.

అలాగే జగిత్యాల రూరల్ మండలం వెల్దుర్తి గ్రామానికి చెందిన ఉంగరాల లక్ష్మిరాజం తల్లి ఉంగరాల అమృతమ్మ మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ వెంట పాక్స్ డైరెక్టర్ దామోదర్ రావు,మాజీ పాక్స్ చైర్మెన్ సదాశివ రావు, ఉపసర్పంచ్ శేఖర్,మాజీ ఎంపీటీసీ శంకర్, వార్డ్ మెంబెర్ మహేష్ గౌడ్,సర్పంచ్ ప్రకాష్ , ఎఎంసీడైరెక్టర్శ్రీకాంత్,పడిగేలాశ్రీనివాస్,చేదలితిరుపతి, గంగాధర్,లక్ష్మిరాజం, శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కు కోసం ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలి

– బిజెపి చింతపల్లి మండల అధ్యక్షుడు సముద్రాల నాగేష్

పెన్ పవర్,అక్టోబర్ 30

వరంగల్ఖమ్మంనల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి జరిగే ఎన్నికల్లో ఓటు హక్కు పొందేందుకు అర్హులైన ప్రతి పట్టభద్రుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని భారతీయ జనతా పార్టీ చింతపల్లి మండల అధ్యక్షుడు సముద్రాల నాగేష్ పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ… ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అనేది అత్యంత విలువైన శక్తి అని పేర్కొన్నారు. చట్టసభల్లో పట్టభద్రులు, నిరుద్యోగులు, ఉద్యోగుల సమస్యలను బలంగా ప్రస్తావించి, వారి హక్కుల సాధనకు నిరంతరం కృషి చేసే సరైన నాయకత్వాన్ని ఎన్నుకోవడంలో ఈ ఎమ్మెల్సీ ఎన్నికలు అత్యంత కీలకమైనవని ఆయన తెలిపారు.

అర్హత కలిగిన డిగ్రీ/పట్టభద్రులు ఎవరూ అలసత్వం వహించకుండా, తమకు సంబంధించిన అవసరమైన ధ్రువపత్రాలను జతచేసి నిర్ణీత గడువులోగా ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తు పూర్తి చేయాలని సూచించారు. ప్రతి పట్టభద్రుడూ ఓటరుగా నమోదై ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రత్యక్షంగా భాగస్వామి కావాలని ఆయన

కోరారు. అంతేకాకుండా, తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులు, పరిచయస్తులలో ఉన్న అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించి, ఈ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు చనమోని రాములు, సివర్ల రమేష్, శేఖర్, ఎర్ర వెంకటయ్య, బొడ్డు మహేష్, గజ్జ అభినవ్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

గంగవరం మండలంలో జోరుగా ఎన్నికల ప్రచారం

- గ్రామాల్లో పర్యటిస్తున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులు

గంగవరం, పెన్ పవర్, అక్టోబర్ 29:

గంగవరం మండలంలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ప్రచారం గురువారం ప్రారంభమైంది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, కూటమి అభ్యర్థులు తమ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయా గ్రామాల్లో ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఓటర్లను కలుసుకుంటూ తమకు మద్దతు ఇవ్వాలని అభ్యర్థులు కోరుతున్నారు.

గంగవరం మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జడ్పీటీసీ అభ్యర్థి బల్లెం శివదొర మండలంలోని పలు గ్రామాల్లో పర్యటిస్తూ ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా నెల్లిపూడి ఎంపీటీసీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేనక భార్గవికి మద్దతుగా పెదతామరపల్లి గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు యెజ్జు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రచారం చేపట్టారు.

ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కన్వీనర్ తాతపూడి ప్రకాష్, సర్పంచులు మరి డమ్మ, పండమ్మ, వెంకాయమ్మ, నెల్లిపూడి సొసైటీ మాజీ అధ్యక్షుడు ఏసు, ఉపసర్పంచ్ వెంకటరమణ, భానుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

మర్రిపాలెం గ్రామంలో ఎంపీటీసీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బాలు రెడ్డికి మద్దతుగా మాజీ ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు దొర ప్రచారం నిర్వహించారు.

మండలంలోని ఆముదాలబంధ ఎంపీటీసీ అభ్యర్థి సార్ వెంకట్ లక్ష్మి, మోహనాపురం అభ్యర్థి మద్దేటి వెంకటలక్ష్మి, మల్లేరు అభ్యర్థి పాప, సూరంపాలెం అభ్యర్థి బాపనమ్మ, లక్కొండ అభ్యర్థి మడకం శివదొర తదితరులు కూడా తమ గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో రాజకీయ సందడి నెలకొంది.

విద్యార్థులకు నాణ్యమైన విద్య, వసతులు కల్పించాలి

- స్పోర్ట్స్ అరీనాలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలి

- అనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రాన్ని సమర్థవంతంగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

పెన్ పవర్,అక్టోబర్ 30

జిల్లాలోని విద్యా సంస్థల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన వసతులు కల్పించాలని, స్పోర్ట్స్ అరీనాలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, అనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.

గురువారం కలెక్టర్ నిర్మల్ పట్టణ, గ్రామీణ మండలాల్లో విస్తృతంగా పర్యటించి వివిధ సంస్థలు, అభివృద్ధి పనులను పరిశీలించారు.

సోఫీనగర్‌లోని బాలికల సాంఘిక సంక్షేమ డిగ్రీ కళాశాల వసతిగృహాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, విద్యార్థులకు మెరుగైన భద్రతతోపాటు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందించాలని సూచించారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. సెమిస్టర్ పరీక్షల సమయానికి సిలబస్ పూర్తిచేయడంతోపాటు, విద్యార్థుల సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలని అధ్యాపకులకు సూచించారు.

ఎంఈసీ విభాగం విద్యార్థులతో మాట్లాడి విద్య, భోజనం, వసతులపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులతో బోర్డుపై లెక్కలు చేయించి, ప్రతిభ కనబరిచిన వారిని అభినందించి పెన్నులను బహుమతిగా అందజేశారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకుని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు గర్వకారణంగా నిలవాలని ఆకాంక్షించారు. కళాశాలకు వెళ్లే ప్రధాన రహదారి నుంచి రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

దివ్యనగర్‌లోని స్పోర్ట్స్ అరీనాను పరిశీలించిన కలెక్టర్, క్రీడాకారులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని, క్రీడలు ఆడేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలు

అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. షటిల్ బ్యాడ్మింటన్, పికిల్‌బాల్ కోర్టుల పరిసరాల్లో ప్రతిరోజూ పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలని సూచించారు.

మహాలక్ష్మివాడ సమీపంలోని అనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్, జంతువుల స్టెరిలైజేషన్ ప్రక్రియను నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఖానాపూర్, భైంసా ప్రాంతాల్లోనూ అనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

డంప్ యార్డును పరిశీలించిన కలెక్టర్, తడి, పొడి చెత్త వేర్పాటు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని, పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహించరాదని సూచించారు.

గండిరామన్న నుంచి కమలానగర్ వరకు చేపడుతున్న అటవీ, రెవెన్యూ భూముల రీ-సర్వే పనులను కలెక్టర్ పరిశీలించారు. సర్వే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించి, అటవీ, రెవెన్యూ శాఖల భూముల హద్దులను స్పష్టంగా గుర్తించాలని అధికారులకు సూచించారు. ఈ ప్రక్రియ భూముల సరిహద్దుల నిర్ధారణకు, భవిష్యత్తులో వివాదాల నివారణకు దోహదపడుతుందని తెలిపారు.

ఈ పర్యటనలో డివిఎహెచ్ఓ సురేష్, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, తహసీల్దార్లు రాజు, ప్రభాకర్, మున్సిపల్ డీఈ హరిభువన్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

దేవరకొండ నియోజకవర్గంలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

పెన్ పవర్, అక్టోబర్ 29:

ఎల్‌నినో ప్రభావం వల్ల ఈ ఏడాది ఆశించిన స్థాయిలో వర్షాలు పడక వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో, దేవరకొండ నియోజకవర్గంలోని ఏ ఒక్క గ్రామంలోనూ ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ స్పష్టం చేశారు. గురువారం ఆయన మిషన్ భగీరథ ఉన్నతాధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ… గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు తాగునీటి కొరత రాకుండా ఉండటమే ప్రభుత్వ ప్రాధాన్యత అని పేర్కొన్నారు. ప్రణాళికాబద్ధంగా నీటి సరఫరా జరిగేలా చూడాలని, ప్రధానంగా నీటి ఎద్దడి తలెత్తే అవకాశం ఉన్న సమస్యాత్మక గ్రామాలు, తండాలను ముందుగానే గుర్తించి అక్కడ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. పైప్‌లైన్ లీకేజీలు, మోటార్ల మరమ్మతులు లేదా సాంకేతిక లోపాలు ఎక్కడైనా ఉంటే వెంటనే సరిచేసి నిరంతరాయంగా నీటిని సరఫరా చేయాలని సూచించారు. మిషన్ భగీరథ అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ నీటి సరఫరా తీరుపై పర్యవేక్షణ జరపాలని స్పష్టం చేశారు. ప్రజల తాగునీటి అవసరాలు తీర్చడంలో అధికారులు ఏమాత్రం నిర్లక్ష్యం వహించవద్దని, అప్రమత్తంగా ఉంటూ బాధ్యతాయుతంగా పనిచేయాలని హెచ్చరించారు.



ఈ కార్యక్రమంలో ఉన్నత అధికారులు ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అప్పిశెట్టి ఉదయ్ శంకర్, పీవీ కృష్ణారావు ఆధ్వర్యంలో గిద్దలూరు 21వ వార్డులో ఎన్డీఏ ప్రచారం జోరు

పెన్ పవర్, అక్టోబర్ 29:

మార్కాపురం జిల్లా గిద్దలూరు పట్టణంలోని 21వ వార్డు ఎన్డీఏ కూటమి కౌన్సిలర్ అభ్యర్థి శ్రీమతి దేమా ఆదిలక్ష్మమ్మకు మద్దతుగా మోడంపల్లిలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పి.వి. కృష్ణారావు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదిలక్ష్మమ్మకు సైకిల్ గుర్తుపై, గిద్దలూరు మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి డాక్టర్ జె.వి. నారాయణకు కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఎన్డీఏ కూటమి విజయం సాధిస్తే గిద్దలూరు పట్టణంలో సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని, పట్టణాన్ని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దవచ్చని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షుడు అప్పిశెట్టి ఉదయ్ శంకర్, గిద్దలూరు రూరల్ మండల అధ్యక్షుడు కె. వెంకటేశ్వరరెడ్డి, అర్ధవీడు మండల అధ్యక్షుడు కె. వీరయ్య పాల్గొన్నారు. ప్రజల ఆశీస్సులు, ఆదరణ మధ్య ప్రచారం కొనసాగడంతో ఆదిలక్ష్మమ్మ విజయం నల్లేరుపై నడకేనన్న ధీమాను బీజేపీ నాయకులు వ్యక్తం చేశారు.

పొత్తులపై చంద్రబాబు సంచలన నిర్ణయం.. అలా చేస్తే సస్పెన్షనే!

విజయవాడ, అక్టోబరు 29 పెన్ పవర్: స్థానిక సంస్థల ఎన్నికలలో కూటమి పార్టీల మధ్య పొత్తు ధర్మం కచ్చితంగా అమలయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఎన్డీఏ కూటమిలోని పక్షాలన్నీ కలిసికట్టుగా ముందుకు సాగాలని, అభ్యర్థుల గెలుపు కోసం అందరూ సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఎక్కడైనా రెబల్స్ బరిలో ఉంటే వెంటనే సస్పెండ్ చేయాలని పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. మూడు పార్టీల కలిసి నిలబెట్టిన వారే కూటమి అభ్యర్థి అంటూ సీఎం స్పష్టం చేశారు. పార్టీ నిర్ణయానికి విరుద్ధంగా పోటీ చేసిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని తేల్చిచెప్పారు. రాష్ట్రమంత్రి వర్గ సమావేశం అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో మంత్రులు తాజా రాజకీయాలపై చర్చించారు. ప్రస్తుతం మున్సిపల్, జడ్పీ, మండల పరిషత్ ఎన్నికల ప్రచార పర్వం ఎలా సాగుతుందో అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఇంచార్జి మంత్రులు ఆయా జిల్లాల్లో కూటమి అభ్యర్థుల గెలుపు బాధ్యతను తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా స్థానిక ఎన్నికలలో రెబల్స్ అంశంపై సీఎం, మంత్రులు కూలంకుషంగా చర్చించారు. డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తో కలిసి సీట్ల సర్దుబాటు చేసుకున్నామని సీఎం గుర్తుచేశారు. ఈ ఎన్నికల్లో అభ్యర్థులను చూసి కాకుండా, ఎన్డీఏ కూటమిని చూసి ప్రజలు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఈ రెండున్నరేళ్ల కాలంలో రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజల్లో అత్యంత సానుకూల వాతావరణం ఉందని కేబినెట్ అభిప్రాయపడింది.

రెబల్స్ దారిలోకి వస్తారా?

ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో రెబల్స్ దారిలోకి వస్తారా? అనే చర్చ జరుగుతోంది. మున్సిపల్ ఎన్నికల ప్రచార పర్వం రేపటితో ముగియనుండగా, 1వ తేదీన ఎన్నికలు జరగనున్నాయి. అదేవిధంగా జడ్పీటీసీ, ఎంపీటీసీలకు నామినేషన్ ఉపసంహరణ గడువు ఇప్పటికే పూర్తయింది.



దీంతో పలుచోట్ల కూటమి సర్దుబాట్లను లెక్కచేయకుండా టీడీపీ నేతలు పోటీ చేస్తున్నారని చెబుతున్నారు. ఇప్పటికే మిత్రపక్షాలకు తక్కువ సీట్లు ఇచ్చారనే అసంతృప్తి నడుమ పార్టీ నేతలు తిరుగుబాటు చేయడంపై సీఎం సీరియస్ గా ఉన్నారని అంటున్నారు. రెబల్స్ విషయంలో మెతక వైఖరి ప్రదర్శిస్తే మిత్రపక్షాలు తప్పుగా అర్థం చేసుకునే అవకాశం ఉన్నందున మాట వినని వారిపై వేటు వేయాలని సీఎం స్పష్టమైన వైఖరి తీసుకున్నారని అంటున్నారు. ఇప్పటివరకు ఉన్న చిన్న చిన్న వివాదాలను ఎక్కడికక్కడ పరిష్కరించుకోవాలని చివరి అవకాశం ఇవ్వాలని, లేదంటే సస్పెండ్ చేయాలని తెగేసి చెప్పారని చెబుతున్నారు.

మంత్రులకు ఎన్నికల బాధ్యతలు

ఇక మంత్రులు తమ సొంత నియోజకవర్గాలతో పాటు, ఇంచార్జి బాధ్యతలు చూస్తున్న జిల్లాలపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టాలని సీఎం ఆదేశించారు. "అభ్యర్థుల గెలుపు బాధ్యత పూర్తిగా మంత్రులదే" అని స్పష్టం చేశారు. ముందుగా పట్టణ స్థానిక సంస్థలు, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు పూర్తవుతాయని, ఆ వెంటనే పంచాయతీ ఎన్నికలు, ఆ తర్వాత సొసైటీ ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇప్పట్నుంచే నాయకులు, కేడర్ అన్నింటికీ తగిన ఏర్పాట్లు చేసుకోవాలని, ఎన్నికల ప్రక్రియ ముగిసిన తరువాత పూర్తిస్థాయి పాలనపై దృష్టి సారిద్దామని కేబినెట్ సమావేశంలో పేర్కొన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. జనసేన, బీజేపీ నుంచి తలెత్తిన చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని, ప్రజలు, కేడర్ నుంచి మంచి సానుకూల స్పందన వస్తోందని వ్యాఖ్యానించినట్లు సమాచారం. ఎన్డీఏ కూటమి సమన్వయంతో ముందుకు వెళ్తున్న తరుణంలో, రెబల్స్ విషయంలో కఠినంగా వ్యవహరించాలని తీసుకున్న నిర్ణయం ద్వారా కూటమిలో క్రమశిక్షణ మరింత బలపడుతుందని నేతలు భావిస్తున్నారు.

ఓటుకు రూ.3 వేలు.. బొత్స వర్సెస్ కిమిడి పోరు, ఓటర్లకు గరిష్ట ధర!

విజయవాడ, అక్టోబరు 29 పెన్ పవర్: విజయనగరం జిల్లా చీపురుపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో స్థానిక ఎన్నికలు రాజకీయ సెగలు పుట్టిస్తున్నాయి. ఈ నియోజకవర్గంలోని గరివిడి మండల జడ్పీటీసీ స్థానానికి సీనియర్ నేతలు కిమిడి కళావెంకటరావు, బొత్స సత్యనారాయణ కోడళ్లు పోటీ పడుతున్నారు. దీంతో గరివిడి జడ్పీటీసీ ఎన్నిక ఇరువురు నేతలకు ప్రతిష్టాత్మకంగా మారిందని అంటున్నారు. కళావెంకటరావు ప్రస్తుతం చీపురుపల్లి ఎమ్మెల్యేగా ఉండగా, బొత్స ఇదే నియోజకవర్గం నుంచి మూడు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై మంత్రిగా పనిచేశారు.

గత ఎన్నికల్లో బొత్సను ఓడించిన కళావెంకటరావు చీపురుపల్లిని సుస్థిరం చేసుకోవాలనే ఆలోచనలో ఉన్నట్లు చెబుతున్నారు. దీంతో కోడలిని జడ్పీటీసీగా బరిలో దింపి జడ్పీ చైర్మన్ స్థానాన్ని ఆశిస్తున్నారని అంటున్నారు. ఇదే సమయంలో బొత్స కూడా గత ఎన్నికల్లో ఎదురైన పరాభవానికి సమాధానంగా నియోజకవర్గంలోని నాలుగు స్థానాలు గెలుచుకునే లక్ష్యంతో పావులు కదుపుతున్నారని చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో ఇరువురు నేతలు వ్యక్తిగత ప్రతిష్టకు తీసుకుని విజయం కోసం వ్యూహాలు రచిస్తున్నారని చెబుతున్నారు. చీపురుపల్లి నియోజకవర్గంలో నాలుగు జడ్పీటీసీలు ఉండగా, ఇందులో రెండు చోట్ల బొత్స కుటుంబం నుంచి కోడలు పూజిత (గరివిడి), చెల్లెలు వెంకటలక్ష్మి (గుర్ల) పోటీ చేస్తున్నారు. ఈ ఇద్దరిలో బొత్స కోడలు పూజిత గెలుపు ఆయనకు వ్యక్తిగతంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా మారిందని అంటున్నారు. దీనికి ప్రధాన కారణం సిట్టింగ్ ఎమ్మెల్యే కళావెంకటరావు కోడలు సంధ్య పోటీ ఉండటమే అంటున్నారు. గరివిడి మండలం తొలి నుంచి టీడీపీకి కంచుకోటగా చెబుతున్నారు. అయితే ఇక్కడ బొత్స వ్యక్తిగత ఇమేజ్ కూడా ఓటర్లను ప్రభావితం చేసే అవకాశం ఉందని అంటున్నారు.గత ఎన్నికల్లో బొత్సపై గెలిచిన ఎమ్మెల్యే కళావెంకటరావు తన గెలుపు గాలివాటం కాదని నిరూపించుకోవాలని భావిస్తున్నారని చెబుతున్నారు. తన సొంత నియోజకవర్గమైన రాజాం ప్రస్తుతం విజయనగరం జిల్లాలో ఉండటం వల్ల తన కుటుంబ రాజకీయ భవిష్యత్తుకు ఈ ఎన్నికలు కీలకం అన్న ఆలోచనలో కళా ఉన్నారని అంటున్నారు. ఇక బొత్స కూడా ఇంచుమించు ఇదే ఆలోచనతో స్థానిక ఎన్నికలపై గట్టిగా ఫోకస్ చేశారని చెబుతున్నారు. గత ఎన్నికల్లో అనూహ్య ఓటమితో డీలా పడిన బొత్స.. ఈ ఎన్నికల ద్వారా తిరిగి పుంజుకోవాలని, చీపురుపల్లి తన కంచుకోటగా నిరూపించుకోవాలని తాపత్రయ పడుతున్నారని చెబుతున్నారు.దీంతో ఇద్దరు సీనియర్ నేతలు ఎత్తుకుపైఎత్తులు వేస్తుండటంతో గరివిడి జడ్పీటీసీ ఎన్నిక హీట్ పుట్టిస్తోందని అంటున్నారు. ఇరువురు నేతలు గెలుపు కోసం ఎంతవరకు అయినా వెళ్లేలా కనిపిస్తుండటంతో ఓటర్లకు మంచి కానుకలు అందుతున్నాయని ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం నియోజకవర్గంలో జరుగుతున్న ప్రచారం ప్రకారం ఒక్కో ఓటుకు మూడు వేల రూపాయలు అయినా చెల్లించేందుకు ఆయా పార్టీలు సిద్ధమవుతున్నట్లు చెబుతున్నారు. గ్రామాలకు గ్రామాలను కొనేసి ఎన్నికను ఏకపక్షం చేసుకోవాలనే ఆలోచనతో నాయకులు ఉన్నారని అంటున్నారు. దీంతో ఈ నియోజకవర్గంలో ఇంతకు ముందు ఎన్నడూ లేనట్లు ప్రస్తుతం ఓటుకు గరిష్ట రేటు పలుకుతోందని చెబుతున్నారు.

ఏబీవీ ఎఫెక్ట్ ఎంత? : సోషల్ మీడియాలోనే కనిపిస్తున్న హడావుడి

విజయవాడ, అక్టోబరు 29 పెన్ పవర్: రాష్ట్రంలో అత్యంత రాజకీయ ప్రాధాన్యం ఉన్న విజయవాడ నగర పాలక సంస్థ ఎన్నికలు ఆసక్తి రేపుతున్నాయి. రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు ఇండిపెండెంటుగా పోటీలోకి దిగడంతో నగర రాజకీయమే మారిపోయిందన్న సంకేతాలు వెలువడుతున్నాయి. ఆయనకు మద్దతుగా విద్యావంతులు, రిటైర్డ్ ఐఏఎస్, పోలీసు అధికారులు గళం వినిపిస్తున్నారు. ఇదే సమయంలో ఏబీవీ సైతం సోషల్ మీడియా వేదికగా జోరుగా ప్రచారం చేస్తున్నారు. దీంతో నగరంలో కూటమి వర్సెస్ ఏబీవీ అన్నట్లు రాజకీయం మారిపోయిందని విశ్లేషిస్తున్నారు. అయితే ఇదంతా సోషల్ మీడియా సృష్టి మాత్రమేనని, క్షేత్రస్థాయిలో కూటమి, విపక్షం వైసీపీ మధ్య ముఖాముఖి పోరు మాత్రమే ఉందని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. దీనికి కారణంగా డిజిటల్ ప్రచారంలో ఏబీవీ పైచేయి సాధిస్తున్నప్పటికీ, డివిజన్ పర్యటనల్లో జోరు చూపలేకపోవడమే అంటున్నారు.

అంతా డిజిటల్ ప్రచారమే..

స్వతంత్ర అభ్యర్థిగా మేయర్ స్థానానికి పోటీ చేస్తున్న ఏబీవీ తొలి నుంచి సోషల్ మీడియా ప్రచారంలో ముందంజలో ఉన్నారని విశ్లేషిస్తున్నారు. రిటైర్ అయిన నుంచి సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ వివిధ ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నేరుగా ప్రశ్నిస్తున్న ఏబీవీకి ఈ ఎన్నికల్లో ప్రచారం నిమిత్తం డిజిటల్ మీడియా బాగా పనికొచ్చిందని విశ్లేషిస్తున్నారు. అయితే డిజిటల్ మీడియా విస్తృతి ఎక్కువగా ఉండటం, అందులో ఆయన ప్రచారం, అభ్యర్థన విజయవాడ నగర వాసులకు ఎంతవరకు చేరుతుందనే అంశమై ప్రశ్నలు



తలెత్తుతున్నాయని చెబుతున్నారు. రాష్ట్రంలో ఎక్కడి వారు అయినా డిజిటల్ ప్రచారంపై స్పందించవచ్చునని, కానీ వారు ఓటు వేసే అవకాశం ఉండదనే విషయాన్ని ప్రస్తావిస్తున్నారు. దీంతో క్షేత్రస్థాయిలో నేరుగా ప్రచారం చేయడం వల్లే ఎక్కువ ప్రయోజనం ఉంటుందని పరిశీలకులు సూచిస్తున్నారు.

సమయమే అసలు సమస్య

డిజిటల్ మాధ్యమంలో జోరుగా ప్రచారం చేసుకుంటున్న ఏబీవీ.. ఓటర్లను చేరువయ్యే క్షేత్రస్థాయి పర్యటనల్లో వెనకబడుతున్నారని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. నగరం పరిధిలో ఆయన తీరిక లేకుండా పర్యటిస్తున్నా, సమయం తక్కువగా ఉండటం వల్ల ముక్తసరిగా సరిపెట్టాల్సివస్తోందని, అదే సమయంలో తీరిక లేని నగర జనం ఆయన మాటలను వినేందుకు కూడా సరిగా సమయం కేటాయించలేకపోతున్నారని అంటున్నారు. దీనివల్ల ఏబీవీ ప్రచారం ప్రజలకు ఎంతవరకు చేరుతుందనేది ప్రశ్నార్థకంగా మారిందని అంటున్నారు. ఈ నేపథ్యంలో ఏబీవీ ఎంతవరకు ప్రభావం చూపగలరనేది హాట్ టాపిక్ అవుతోంది. మేయర్ రేసులో దిగుతున్నట్లు ఏబీవీ ప్రకటించిన వెంటనే ప్రధాన పార్టీలకు ముచ్చెమటలు పట్టాయని అంటున్నారు. అయితే ప్రచార తీరు చూసిన తర్వాత తమకు ఏం నష్టం లేదన్న ధీమా వ్యక్తం చేస్తున్నాయని చెబుతున్నారు.

అసలు వ్యూహం వేరే..

ఇక ఏబీవీ పోటీపై పరిశీలకులు రకరకాలుగా విశ్లేషిస్తున్నారు. మేయర్ గా పోటీ చేయాలన్న ఏబీవీ అనూహ్య నిర్ణయం వెనుక పక్కా రాజకీయ వ్యూహం ఉందని అంటున్నారు. రిటైర్ అయిన తర్వాత తనను నిర్లక్ష్యం చేస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబుపై అసంతృప్తితో రగిలిపోతున్న ఏబీవీ.. తన సామర్థ్యం ఏంటో నిరూపించుకోవడమే కాకుండా, ఆ మేరకు ప్రభుత్వ పెద్దలకు స్పష్టమైన సంకేతం ఇవ్వాలనే ఆలోచనతోనే ఈ ఎన్నికల రంగంలోకి దిగినట్లుగా అనుమానిస్తున్నారు. కార్పొరేషన్ ఎన్నికల్లో గెలుపోటములతో సంబంధం లేకుండా తనకు వచ్చే ఓట్లే ప్రాతిపదికగా భవిష్యత్తు కార్యాచరణ సిద్ధం చేసుకోవాలనే ఆలోచనతో ఏబీవీ రంగంలోకి దిగారని విశ్లేషిస్తున్నారు. ప్రధాన పార్టీలకు దీటుగా ఓట్లు సాధిస్తే విద్యావంతులు, ఉద్యోగుల్లో తన వాదన సరైనదిగా భావించి మరింత దూకుడుగా పనిచేయొచ్చని ఆయన ఆలోచనగా ఉందని, లేనిపక్షంలో తన వైఖరిని పునఃసమీక్షించుకునేలా అడుగులు వేయొచ్చని అంటున్నారు. ఏదిఏమైనా విజయవాడ కార్పొరేషన్ రేసును వ్యూహాత్మకంగా వాడుకోవాలనే ఆలోచనతోనే ఏబీవీ ఉన్నారని చెబుతున్నారు.

పోలవరం ప్రాజెక్టులో మరో కీలక మైలురాయి..

90.1 శాతం ఫిజికల్ ప్రోగ్రెస్

ఏలూరు, అక్టోబరు 29 పెన్ పవర్: ఏపీ జీవనాడి పోలవరం ప్రాజెక్టు నిర్మాణం శరవేగంగా సాగుతుంది. తాజాగా పోలవరం ప్రాజెక్టు మరో ప్రధాన మైలురాయిని చేరుకుంది. సెప్టెంబర్ నాటికి ఈ ప్రాజెక్టు మొత్తం నిర్మాణంలో 90.1 శాతంఫిజికల్ ప్రోగ్రెస్ సాధించగా, మొదటి విడత కింద 78 శాతం పనులు పూర్తైనట్లు అధికారులు తెలిపారు. కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని నీటి వనరుల శాఖ కార్యదర్శి అధ్యక్షతన అక్టోబర్ 12నజరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో సమర్పించిన నివేదిక ప్రకారం ప్రాజెక్టుకు సంబంధించిన హెడ్‌వర్క్స్, ప్రధాన కాలువల పనులు తుది దశకు చేరుకున్నాయి.
స్పిల్‌వే, గ్యాప్-3లో మెయిన్ డ్యామ్, గ్యాప్-1, 2లలో డయాఫ్రమ్ వాల్స్, అప్‌స్ట్రీమ్, డౌన్‌స్ట్రీమ్ కాఫర్ డ్యామ్‌లు, అప్‌స్ట్రీమ్ కాఫర్ డ్యామ్ బట్రెస్, కుడి కాలువ పనులు వంద శాతం పూర్తయ్యాయి.
సివిల్ పనుల్లో 88 శాతం ఆర్థిక పురోగతి, భూసేకరణలో 95.6 శాతం పూర్తైందని నివేదిక తెలిపింది. అయితే, నిర్వాసితుల పునరావాసం, పునర్నిర్మాణం పనులు ప్రస్తుతం 51.9 శాతం వద్దఉండటంతో, ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేయడానికి అధికారులు దీనిపై దృష్టి సారించారు. ఆగస్టు 28, 2024న కేంద్ర క్యాబినెట్ ఫేజ్-1 వ్యయం రూ. 30,436.95 కోట్లకు సవరించి ఆమోదంతెలిపింది. అనంతరం కేంద్ర ప్రభుత్వం నుండి ప్రాజెక్టుకు నిరంతరంగా ఆర్థిక సహాయం అందుతోంది. ఏప్రిల్ 1, 2014 నుండి ఇప్పటివరకు కేంద్రం రూ. 23,485.31 కోట్లను విడుదల చేసింది.ఇందులో నిర్మాణ పనులను మరింత వేగవంతం చేసేందుకు 2024--25, 2025--26 సంవత్సరాలకు గానూ రూ. 7,862.93 కోట్ల ముందస్తు గ్రాంట్ మంజూరు చేసింది. పోలవరం ప్రాజెక్టుపూర్తి చేయడానికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేశాయి. డిసెంబర్ 2026 నాటికి ప్రాజెక్టు ప్రాథమిక కనెక్టివిటీ పనులన్నీ పూర్తి చేయనున్నారు. మార్చి 2027 నాటికిగ్యాప్-1లోని ఎర్త్-కమ్-రాక్-ఫిల్ డ్యామ్ ఎంబ్యాంక్‌మెంట్ పనులు పూర్తి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు. జూన్ 2027 నాటికి గ్యాప్-2 ఎంబ్యాంక్‌మెంట్ పనులతో పాటు స్కాడా కంట్రోల్ బిల్డింగ్,ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్లు, యాక్సెస్ రోడ్లు, స్లోప్ ప్రొటెక్షన్ పనులు పూర్తి చేసి ప్రాజెక్టును రెడీ చేయనున్నారు.

నాదెండ్ల మనోహర్ వైపే గురి....

గుంటూరు, అక్టోబరు 29 పెన్ పవర్:

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో , ముఖ్యంగా డిజిటల్ స్పేస్‌లో ప్రస్తుతం తీవ్రమైన చర్చకు దారితీస్తున్న అంశం జనసేన పొలిటికల్ అఫైర్స్ కమిటీ చైర్మన్, రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ లక్ష్యంగా సాగుతున్నసోషల్ మీడియా దాడులు. గతంలో ఎన్నడూ లేని విధంగా కొంతమంది జనసేన సానుభూతిపరులు, అభిమానులు , శ్రేణులు అని చెప్పుకునే నెటిజన్లు నేరుగా నాదెండ్ల మనోహర్‌ను టార్గెట్ చేస్తూ.. ఆయనపార్టీ బాధ్యతల నుంచి తప్పుకోవాలని, లేదా ఆయనను పక్కన పెట్టాలని పోస్టులు పెట్టడం రాజకీయ వర్గాల్లో కలకలం రేపుతోంది. గతంలో అనేక సందర్భాల్లో జనసేనాని పవన్ కళ్యాణ్ స్పందిస్తూ నాదెండ్లమనోహర్‌ను ఏమైనా అంటే నన్ను అన్నట్లే, పార్టీ కష్టకాలంలో నిలబడిన శ్రేయోభిలాషి ఆయన అని బహిరంగ వేదికలపై స్పష్టమైన హామీ ఇచ్చినా కూడా.. ఈ ప్రచారం తగ్గకపోవడం వెనుక పెద్ద పొలిటికల్‌స్కిట్ నడుస్తోందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.నిజానికి, 2019 ఘోర పరాజయం తర్వాత జనసేన ఉనికిని కాపాడుకోవడంలో, క్షేత్రస్థాయిలో పార్టీకి ఒక బలమైన ఆర్గనైజేషనల్ స్ట్రక్చర్‌తీసుకురావడంలో నాదెండ్ల మనోహర్ పాత్రను ఎవరూ కాదనలేరు. మాజీ స్పీకర్‌గా ఆయనకున్న రాజకీయ అనుభవం, లీగల్ , అడ్మినిస్ట్రేటివ్ పరిజ్ఞానం పవన్ కళ్యాణ్‌కు ఎంతో ఉపకరించాయి. పార్టీనాయకులు కార్యకర్తలను సమన్వయం చేయడం, పొత్తుల చర్చల సమయంలో టీడీపీ-బీజేపీ అగ్రనేతలతో సంప్రదింపులు జరపడం వంటి క్లిష్టమైన బాధ్యతలను నాదెండ్ల ఎంతో సైలెంట్‌గా నిర్వర్తించారు.అలాంటి వ్యూహకర్తను ఇప్పుడు ఉన్నపలంగా సొంత పార్టీకి చెందిన నెటిజన్లే నిందించడం వెనుక అసలు ఉద్దేశం ఏమిటనేది ప్రధాన ప్రశ్నగా మారింది.ఈ టార్గెటింగ్ వెనుక మొదటి ప్రధాన కారణం.. సీట్లకేటాయింపులు , స్థానిక సంస్థల టికెట్ల అసంతృప్తి . కూటమి ప్రభుత్వంలో జనసేన 21 అసెంబ్లీ స్థానాల్లో 100% స్ట్రైక్ రేట్‌తో విజయం సాధించినప్పటికీ, స్థానిక ఎన్నికల్లో పొత్తుల కారణంగా అనేకమందిక్షేత్రస్థాయి నేతలకు, పోటీ చేయాలనుకున్న ఆశావహులకు సీట్లు దక్కలేదు. మున్సిపల్, పంచాయతీ, పరిషత్ ఎన్నికలలో కూడా సీట్ల కేటాయింపుల బాధ్యత నాదెండ్ల మనోహర్ నేతృత్వంలోని పిఏసిసమీక్షిస్తుండటంతో.. అవకాశాలు రాని ఆశావహులు తమ కోపాన్ని పవన్ కళ్యాణ్‌పై చూపించలేక, ఆయనకు కుడి భుజంగా ఉన్న నాదెండ్లపైకి మళ్లిస్తున్నారని విశ్లేషకులు భావిస్తున్నారు. పవన్ కళ్యాణ్‌నుకలవడానికి లేదా ఆయన వరకు తమ ప్రతిపాదనలు తీసుకెళ్లడానికి నాదెండ్ల మనోహర్ ఒక పెద్ద అడ్డంకిగా మారారని, ఆయన అనుమతి లేనిదే అధినేతను కలిసే అవకాశం దక్కడం లేదని ద్వితీయ శ్రేణినేతలలో కొంత అసహనం ఉంది. రాజకీయాల్లో పార్టీ అధినేత చుట్టూ ఉండే రక్షణ కవచం వంటి నేతలే ఎప్పుడూ క్యాడర్ ఆగ్రహానికి మొదటి బాధితులవుతుంటారు. ఈ క్రమంలోనే పవన్ కంటే ముందునాదెండ్ల విమర్శల దాడికి గురవుతున్నారు.విపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, ఇతర ప్రత్యర్థులు జనసేనను సంస్థాగతంగా బలహీనపరచడానికి డివైడ్ అండ్ రూల్ వ్యూహాన్ని అమలు చేస్తున్నాయనే కోణాన్నితోసిపుచ్చలేం. నాదెండ్ల మనోహర్‌ను సామాజిక వర్గపరంగా, అలాగే రైట్ హ్యాండ్ స్థానం నుంచి వేరు చేయగలిగితే.. పవన్ కళ్యాణ్ చుట్టూ ఉన్న పరిపాలనా వ్యవస్థ, సమన్వయం దెబ్బతింటుందనేదిప్రత్యర్థుల ఆలోచన అయి ఉండవచ్చు. సోషల్ మీడియాలో డమ్మీ ప్రొఫైల్స్ ద్వారా జనసేన కార్యకర్తల పేరిట నాదెండ్లపై నెగెటివ్ ప్రచారం చేయించడం ఈ మైండ్ గేమ్‌లో భాగమని భావిస్తున్నారు. అసలునాదెండ్ల మనోహర్‌ను పార్టీకి దూరం చేస్తే లేదా ప్రాధాన్యత తగ్గిస్తే ఎవరికి లాభం.. ప్రథమంగా, ఇది జనసేనకు తీవ్రమైన నష్టాన్ని కలిగిస్తుంది. పవన్ కళ్యాణ్ పూర్తిస్థాయి డిప్యూటీ సీఎంగా నిరంతరం బిజీగాఉండే సమయంలో పార్టీ రోజువారీ వ్యవహారాలు చూసే అనుభవజ్ఞుడైన అడ్మినిస్ట్రేటివ్ ఫేస్ కరువవుతుంది. రెండవది, కూటమి భాగస్వామ్య పక్షాలైన టీడీపీ, బీజేపీలతో సత్సంబంధాలు నెరపే సమన్వయకర్తతగ్గిపోతారు. ప్రత్యర్థులకు ఇది చాలా పెద్ద విజయం కాగా, జనసేనలోని కొన్ని అసంతృప్తి వర్గాలకు తాత్కాలిక సంతోషాన్ని ఇవ్వవచ్చు. సోషల్ మీడియా ట్రోలింగ్స్ , అసంతృప్తులు రాజకీయాల్లో సహజమేఅయినప్పటికీ, నాదెండ్ల మనోహర్ లాంటి సీనియర్ నాయకుడి విషయంలో క్రమశిక్షణ తప్పడం పార్టీకి నష్టం కలిగిస్తుంది. పవన్ కళ్యాణ్ స్వయంగా రంగంలోకి దిగి తన స్పష్టమైన సందేశాన్ని మళ్లీ శ్రేణులకుఅందిస్తే తప్ప, నాదెండ్లపై సాగుతున్న ఈ డిజిటల్ ప్రచారానికి తెరపడకపోవచ్చు

స్థానిక ఎన్నికల వేళ టీడీపీలో అంతర్గత సెగ..

విజయవాడ, అక్టోబరు 29 పెన్ పవర్:

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం తుది దశకు చేరుకుంటున్న వేళ కూటమి పార్టీల్లో అంతర్గత విభేదాలు చర్చనీయాంశంగా మారుతున్నాయి. కొన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలకు, స్థానిక నాయకులకు మధ్య కొనసాగుతున్న అసంతృప్తి ఎన్నికలపై ప్రభావం చూపించే అవకాశం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. తమకు తగిన ప్రాధాన్యం ఇవ్వడం లేదని కొందరు నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తుండగా, ఎన్నికల సమయంలో సహకరించకపోవడం పార్టీ విజయావకాశాలను దెబ్బతీస్తుందని ఎమ్మెల్యే వర్గాలు భావిస్తున్నాయి. నవంబరు 1న జరగనున్న మున్సిపాలిటీ, కార్పొరేషన్ ఎన్నికలనేపథ్యంలో ఈ పరిణామాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.తెలుగుదేశం పార్టీ లో కొన్ని ప్రాంతాల్లో స్థానిక నాయకులు, ఎమ్మెల్యేల మధ్య సమన్వయ లోపం స్పష్టంగా కనిపిస్తున్నట్లు రాజకీయ వర్గాల్లోచర్చ జరుగుతోంది. ఎమ్మెల్యేలు తమకు సంబంధించిన నాయకులకే ప్రాధాన్యం ఇస్తున్నారని, ఇతర వర్గాలను పట్టించుకోవడం లేదని అసంతృప్తితో ఉన్న నేతలు ఆరోపిస్తున్నట్లు సమాచారం. దీంతోఅధికారిక అభ్యర్థులకు ప్రచారంలో అవసరమైన సహకారం అందడం లేదనే వాదనలు వినిపిస్తున్నాయి. మరోవైపు, ఎన్నికల సమయంలో అందరూ పార్టీ నిర్ణయానికి కట్టుబడి పనిచేయాలని ఎమ్మెల్యేలుతమ అనుచరులకు సూచిస్తున్నట్లు తెలుస్తోంది.ఆళ్లగడ్డ నియోజకవర్గంలో మాజీ మంత్రి భూమా అఖిలప్రియ కు, స్థానికంగా ఉన్న కొన్ని నాయకుల వర్గాలకు మధ్య విభేదాలు ఉన్నాయనే ప్రచారంరాజకీయంగా చర్చకు దారితీసింది. ఆమెకు సన్నిహితంగా ఉన్న నాయకులకు కొందరు స్థానిక నేతలు సహకరించడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కూటమి తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థులకుకూడా కొన్ని వర్గాల నుంచి ఆశించిన స్థాయిలో మద్దతు లభించడం లేదనే చర్చ సాగుతోంది. అయితే ఈ పరిణామాలపై సంబంధిత నాయకుల అధికారిక స్పందనలు, పూర్తి వివరాలు వెలువడాల్సిఉంది.మున్సిపల్ చైర్మన్, మేయర్ పదవులను ఆశించిన నాయకులకు అవకాశం దక్కకపోవడం కూడా అసంతృప్తికి కారణమవుతోంది. కొన్ని ప్రాంతాల్లో తెలుగుదేశం నాయకులు, వారి కుటుంబ సభ్యులుపదవులను ఆశించగా, పొత్తులో భాగంగా ఆ స్థానాలు జనసేన , భారతీయ జనతా పార్టీ అభ్యర్థులకు కేటాయించినట్లు తెలుస్తోంది. మరికొన్ని చోట్ల పార్టీ కోసం పనిచేసినప్పటికీ తమకు అవకాశం రాలేదనిభావిస్తున్న నేతలు ప్రచారానికి దూరంగా ఉంటున్నారనే వార్తలు వస్తున్నాయి. పార్టీ అధిష్ఠానం నుంచి సూచనలు వచ్చినా, బుజ్జగింపు ప్రయత్నాలు సాగుతున్నా అసంతృప్తి పూర్తిగా తగ్గడం లేదనేఅభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.విజయవాడ, విజయనగరం , కర్నూలు, అనంతపురం, చిత్తూరు వంటి నగరాల్లో స్థానిక నాయకుల మధ్య సమన్వయం ఎన్నికల ఫలితాలకు కీలకంగా మారే అవకాశంఉంది. అభ్యర్థులకు క్షేత్రస్థాయిలో కార్యకర్తల మద్దతు లభించకపోతే ప్రచార ప్రభావం తగ్గే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో టీడీపీ నాయకత్వం పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, విభేదాలనుపరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. అసంతృప్త నేతలకు నామినేటెడ్ పదవులు కల్పించడం ద్వారా వారిని పార్టీ కార్యకలాపాల్లో చురుగ్గా భాగస్వాములను చేసే ఆలోచన కూడా చర్చలో ఉంది.చివరి దశ ప్రచారంలో అసంతృప్తులను ఎంతవరకు సమన్వయం చేయగలరన్నది ఇప్పుడు కీలకంగా మారింది. వ్యక్తిగత విభేదాలను పక్కనపెట్టి కూటమి అభ్యర్థుల విజయానికి నాయకులు కలిసిపనిచేస్తారా? లేక అంతర్గత పోరు ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపుతుందా? అన్నది నవంబరు 1న జరిగే ఎన్నికలతో స్పష్టమయ్యే అవకాశం ఉంది.

పాక్ బౌలర్లకు ఆ టాలెంటే లేదు.. బుమ్రా ముందు వాళ్లంతా వేస్ట్

పాకిస్తాన్ క్రికెట్ అనగానే ఒకప్పుడు భీకరమైన ఫాస్ట్ బౌలర్లు గుర్తుకొచ్చేవాళ్ళు.. కానీ కాలం మారింది, ఇప్పుడు పాక్ క్రికెట్ పరిస్థితి దయనీయంగా తయారైంది. సరిగ్గా ఇదే విషయాన్ని పాకిస్తాన్ మాజీ పేసర్ వకార్ యూనిస్ ఓ పోడ్‌కాస్ట్‌లో బయటపెట్టాడు. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో టీమిండియా పేస్ గన్ జస్ప్రీత్ బుమ్రా దెబ్బకు పాక్ బౌలర్లు ఎక్కడా నిలవలేరని, అసలు బుమ్రా దరిదాపుల్లోకి కూడా ఎవరూ రాలేరని కుండబద్దలు కొట్టాడు. పాకిస్తాన్ మాజీ ఆటగాడే స్వయంగా ఇండియన్ ప్లేయర్ల గొప్పతనాన్ని ఒప్పుకోవడం ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది.

పాక్‌కు ఆ తలరాత లేదు.. బుమ్రాతో పోలికేంటి?:
పాకిస్తాన్ బౌలర్లు తమ జట్టును ఎప్పుడూ గెలిపించలేకపోతున్నారని పరోక్షంగా ఎద్దేవా చేస్తూ వకార్ యూనిస్ అసలు నిజాలని బయట పెట్టాడు.

పాక్ పై బుమ్రా పగడపు కోట: 2024 టీ20 వరల్డ్ కప్‌లో న్యూయార్క్‌లో పాకిస్తాన్ గెలవాల్సిన మ్యాచ్‌ను బుమ్రా ఒక్కడూ ఎలా తిప్పికొట్టాడో వకార్ గుర్తుచేసుకున్నాడు. పాకిస్తాన్ ఆ మ్యాచ్ కోల్పోవడానికి అసలు కారణమే లేదు.. కానీ బుమ్రా దెబ్బకు రిజ్వాన్ అండ్ కో పెవిలియన్ చేరింది. పాక్ కెప్టెన్‌కు కష్టమొస్తే ఎవరో దిక్కుతోచదు.. కానీ రోహిత్ శర్మ మాత్రం బంతిని టక్కున బుమ్రా చేతిలో పెట్టి మ్యాచ్ గెలిపిస్తాడు అంటూ పాక్ బౌలర్ల అసమర్థతను ఎత్తిచూపాడు.

వైట్ బాల్ కింగ్: వైట్ బాల్ క్రికెట్‌లో జస్ప్రీత్ బుమ్రా లెవెలే వేరని, ఒత్తిడిలో మ్యాచ్‌లను మలుపు తిప్పే దమ్ము ఒక్క బుమ్రాకే ఉందని వకార్ కితాబిచ్చాడు.

టెస్టుల్లో బుమ్రాపై వకార్ కౌంటర్:
వైట్ బాల్‌లో బుమ్రాను పొగిడిన వకార్.. టెస్టుల విషయానికి వచ్చేసరికి తనలోని పాకిస్తానీ నైజాన్ని బయటపెట్టాడు. ఆస్ట్రేలియాకు చెందిన మిచెల్ స్టార్క్, జోష్ హేజెల్‌వుడ్‌లతో బుమ్రాను పోలుస్తూ.. టెస్టుల్లో బుమ్రా ఇంకా చాలా నిరూపించుకోవాలి, ఎందుకంటే అతను ఆస్ట్రేలియా పేసర్ల అంత మ్యాచ్‌లు ఆడలేదంటూ కాస్త తక్కువ చేసే ప్రయత్నం చేశాడు.

ఇండియన్ ఫ్యాన్స్ సెటైర్స్:
అయితే, వకార్ యూనిస్ చేసిన ఈ వ్యాఖ్యలపై భారత క్రికెట్ అభిమానులు సోషల్ మీడియాలో సెటైర్లు పేలుస్తున్నారు. పాకిస్తాన్‌లో దశాబ్దాలుగా ఆడితేనేం.. ఆస్ట్రేలియాలో ఒక్క టెస్టు సిరీస్ గెలవలేని పాక్ ప్లేయర్స్, మా బుమ్రా గురించి మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించినట్లే అంటూ గట్టిగానే కౌంటర్ ఇస్తున్నారు. ఏది ఏమైనా, పాక్ మాజీ దిగ్గజమే స్వయంగా ఇండియన్ పేసర్ల దమ్మును ఒప్పుకోవడం ఇక్కడ అసలు విశేషం.

జస్ప్రీత్ బుమ్రా కెరీర్:
టెస్టులు: 52 మ్యాచ్‌లు । 234 వికెట్లు । 19.7 సగటు । 42.8 స్ట్రైక్ రేట్
వన్డేలు: 91 మ్యాచ్‌లు । 151 వికెట్లు । 23.7 సగటు
టీ20లు: 100 మ్యాచ్‌లు । 126 వికెట్లు । 6.53 ఎకానమీ

టీమిండియా టీ20 జట్టుతో కలిసి శుభ్‌మన్ గిల్ ప్రాక్టీస్.. అసలేం జరుగుతోంది?

భారత వన్డే, టెస్టు జట్ల కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఈ రోజు (2026, అక్టోబర్ 29, గురువారం) ఆక్లాండ్ చేరుకున్నాడు. రాబోయే సుదీర్ఘ న్యూజిలాండ్ పర్యటనలో వన్డే, టెస్టు జట్లను నడిపించేందుకు కివీస్ చేరుకున్న గిల్, ఏమాత్రం ఆలస్యం చేయకుండా నేరుగా ఈడెన్ పార్క్ మైదానంలో టీమిండియా టీ20 జట్టు ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొని అందరినీ షాక్ కి గురి చేశాడు.

ఆక్లాండ్ వేదికగానే వన్డే సిరీస్ స్టార్ట్:
నవంబర్ 4వ తేదీ నుంచి ఆక్లాండ్ వేదికగా 5 మ్యాచ్‌ల వన్డే సిరీస్ ప్రారంభం కానుండగా, నవంబర్ 19 నుంచి వెల్లింగ్టన్‌లో 2 మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ప్రారంభం కానుంది. ఇప్పటికే టీ20 సిరీస్‌ను 3--0తో దక్కించుకున్న భారత జట్టు నెట్ సెషన్‌లో తన పంజాబ్ టీమ్‌మేట్ అభిషేక్ శర్మ తో కలిసి గిల్ సుదీర్ఘంగా బ్యాటింగ్ ప్రాక్టీస్ చేశాడు.

ఐపీఎల్‌లో 732 రన్స్.. టీ20 జట్టులో గిల్ కి నో ఛాన్స్:
ఐపీఎల్ 2026 సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ తరఫున 16 మ్యాచ్‌ల్లో 163.02 స్ట్రైక్ రేట్‌తో ఏకంగా 732 పరుగులు (1 సెంచరీ, 6 హాఫ్ సెంచరీలు) సాధించినప్పటికీ, ప్రస్తుతం భారత టీ20 జట్టులో గిల్‌కు చోటు దక్కలేదు. జట్టులో తీవ్ర పోటీ టీ20 జట్టులో ఓపెనర్లుగా అభిషేక్ శర్మ, సంజు శాంసన్, 15 ఏళ్ల యువ సంచలనం వైభవ్ సూర్యవంశీలు ఫామ్‌లో ఉండటంతో గిల్‌కు టీ20 జట్టులో కాంపిటీషన్ పెరిగింది. డిసెంబర్ 2025లో ధర్మశాలలో దక్షిణాఫ్రికాపై గిల్ చివరి టీ20 ఆడాడు. 2027 వరల్డ్ కప్ కెప్టెన్సీ: 2027 వన్డే వరల్డ్ కప్‌లో టీమిండియాను నడిపించనున్న 27 ఏళ్ల గిల్‌ను బీసీసీఐ వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ కింద జాగ్రత్తగా కాపాడుకుంటోంది. రాబోయే వన్డే, టెస్టు సిరీస్‌లకు ఆయనే కెప్టెన్ కావడంతో టీ20ల నుంచి విశ్రాంతి ఇచ్చారు.

వన్డేల్లో శుభ్‌మన్ గిల్ రేర్ రికార్డ్:
వన్డే ఫార్మాట్‌లో ప్రపంచంలోనే అత్యుత్తమ బ్యాటర్లలో ఒకడిగా కొనసాగుతున్న శుభ్‌మన్ గిల్ రికార్డులు చాలా అద్భుతంగా ఉన్నాయి.
పరుగులు: 70 మ్యాచ్‌ల్లో 3,713 పరుగులు
సగటు (ూజవతీఝస్త్రవ): 64.01
స్ట్రైక్ రేట్: 103.31
సెంచరీలు/హాఫ్ సెంచరీలు: 11 శతకాలు, 20 అర్ధ శతకాలు!

4-0 కోసం టీమిండియా గురి.. కుల్దీప్, వరుణ్‌కు ఛాన్స్? న్యూజిలాండ్‌కు మరో షాక్ తప్పదా!

న్యూజిలాండ్ గడ్డపై భారత క్రికెట్ జట్టు మరో విజయానికి సిద్ధమైంది. ఇప్పటికే ఐదు టీ20ల సిరీస్‌ను 3-0తో కైవసం చేసుకున్న టీమిండియా.. రేపు ఆక్లాండ్‌లో జరిగే నాలుగో టీ20లోనూ గెలిచి ఆధిక్యాన్ని 4-0కు పెంచాలని పట్టుదలగా ఉంది. మరోవైపు వరుస పరాజయాలతో సతమతమవుతున్న న్యూజిలాండ్.. సత్తా చాటాలని చూస్తోంది. ఈ మ్యాచ్‌లో భారత్ గెలుపుతో పాటు జట్టులోని రిజర్వ్ ఆటగాళ్లకు అవకాశాలు దక్కుతాయా? అనే ఆసక్తి కూడా నెలకొంది.

కుల్దీప్, వరుణ్‌కు అవకాశం దక్కేనా?
సిరీస్ ఇప్పటికే భారత్ చేతిలోకి రావడంతో తుది జట్టులో ప్రయోగాలు చేసే అవకాశం ఉంది. ముఖ్యంగా స్పిన్నర్లు కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తికి అవకాశం కల్పించే అంశాన్ని టీమ్ మేనేజ్‌మెంట్ పరిశీలించవచ్చు. బ్యాటింగ్‌ను ఎనిమిదో స్థానం వరకు బలోపేతం చేస్తూ భారత్ ఆడుతున్న విధానం ఇప్పటివరకు మంచి ఫలితాలనే ఇచ్చింది. అయితే నాలుగో టీ20లో అక్షర్ పటేల్ లేదా అద్భుత ఫామ్‌లో ఉన్న నమన్ ధీర్‌కు విశ్రాంతినిస్తే.. కుల్దీప్ లేదా వరుణ్ తుది జట్టులోకి వచ్చే అవకాశముంది. న్యూజిలాండ్‌పై కుల్దీప్ రికార్డు కూడా అతడికి అనుకూలంగా ఉంది. ముఖ్యంగా గ్లెన్ ఫిలిప్స్‌ను ఐదు ఇన్నింగ్స్‌ల్లో నాలుగుసార్లు అవుట్ చేశాడు. అక్షర్ కూడా ఫిలిప్స్‌ను ఐదుసార్లు పెవిలియన్‌కు పంపాడు. దీంతో భారత స్పిన్నర్ల ఎంపిక ఈ మ్యాచ్‌లో ఆసక్తికరంగా మారింది. ఈ సిరీస్‌లో భారత బ్యాటర్లు ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడుతున్నారు. ముఖ్యంగా అభిషేక్ శర్మ విధ్వంసకర ఫామ్‌లో ఉన్నాడు. వెల్లింగ్టన్‌లో కేవలం 35 బంతుల్లోనే సెంచరీ సాధించి న్యూజిలాండ్ బౌలర్లకు చుక్కలు చూపించాడు. అంతర్జాతీయ టీ20ల్లో అతడికది నాలుగో సెంచరీ. టీ20 క్రికెట్లో అతడికి 11వ శతకం కాగా, భారత బ్యాటర్లలో టీ20ల్లో అత్యధిక సెంచరీలు సాధించిన ఆటగాడిగా నిలిచాడు. 2025 నుంచి టీ20ల్లో అభిషేక్ 200.6 స్ట్రైక్‌రేట్‌తో పరుగులు సాధిస్తుండటం అతడి దూకుడుకు నిదర్శనం. న్యూజిలాండ్ బౌలర్లు జాకబ్ డఫీ, కైల్ జేమీసన్‌పై కూడా అతడు భారీ స్ట్రైక్‌రేట్లతో పరుగులు చేశాడు. మరోవైపు ఇషాన్ కిషన్ గాయం నుంచి కోలుకోకపోతే వైభవ్ సూర్యవంశీకి మరో అవకాశం దక్కవచ్చు. అభిషేక్‌తో కలిసి అతడు ఎలా ఆడతాడన్నది అభిమానుల్లో ఆసక్తి రేపుతోంది.

గాయాలతో న్యూజిలాండ్‌కు కష్టాలు
భారత్‌ను నిలువరించడంలో న్యూజిలాండ్ బౌలర్లు విఫలమవుతున్నారు. ఇప్పటికే హెన్రీ అందుబాటులో లేకపోగా, కాలి కండరాల గాయంతో లాకీ ఫెర్గూసన్ సిరీస్ మొత్తానికి దూరమయ్యాడు. వెల్లింగ్టన్‌లో పవర్‌ప్లేలోనే భారత్ రికార్డు స్థాయిలో 118 పరుగులు సాధించడం కివీస్ బౌలింగ్ వైఫల్యాన్ని స్పష్టం చేసింది. కెప్టెన్ మిచెల్ శాంట్నర్ బంతితో రాణిస్తున్నా.. మిగతా బౌలర్ల నుంచి తగిన సహకారం లభించడం లేదు. ఆక్లాండ్‌లోని ఈడెన్ పార్క్ బ్యాటర్లకు అనుకూలంగా ఉండటంతో భారత బ్యాటింగ్‌ను కట్టడి చేయడం కివీస్‌కు పెద్ద సవాలే.

ఈడెన్ పార్క్‌లో ప్రేక్షకుల రికార్డు!
ఈ మ్యాచ్‌కు దాదాపు 40 వేల మంది ప్రేక్షకులు హాజరవుతారని అంచనా. న్యూజిలాండ్‌లో ద్వైపాక్షిక సిరీస్ మ్యాచ్‌కు ఇదే అత్యధిక ప్రేక్షకుల హాజరుగా నిలిచే అవకాశం ఉంది. 2019లో ఇదే వేదికపై భారత్ పురుషుల, మహిళల జట్ల మ్యాచ్‌లకు కలిపి నమోదైన 36,523 మంది హాజరు రికార్డును ఈసారి అధిగమించే అవకాశం ఉంది. టీ20ల్లో న్యూజిలాండ్‌పై భారత్ ఇప్పటివరకు 34 మ్యాచ్‌లు ఆడగా 22 విజయాలు సాధించింది. కివీస్‌పై వరుస విజయాలతో దూసుకెళ్తున్న భారత్.. ఈ మ్యాచ్‌లోనూ గెలిస్తే తమ ఆధిపత్యాన్ని మరింత పెంచుకుంటుంది.

కత్రినను అందుకే దేవతాసుందరిగా ఆరాధిస్తారు!

క్లిష్టమైన బంగారు పూసల పనితనంతో మెరిసిపోతున్న శివాని నగరం

కత్రిన కైఫ్‌ను అభిమానులు ఎందుకు దేవతాసుందరిగా, టైమ్‌లెస్ బ్యూటీగా ఆరాధిస్తారో మరోసారి రుజువు చేసింది ఈ తాజా -వోగ్ ఇండియా- కవర్ షూట్. అభూ జానీ సందీప్ ఖోస్లా డిజైనర్ డ్రెస్.. దానికి తగ్గట్టుగా అమర్చిన పార ట్రెడిషనల్ మోడరన్ కాంబినేషన్ జ్యూవెలరీలో ఈ బ్యూటీ రాచరికపు కన్నె సిరిలా మెరిసిపోయింది. దశాబ్దాలు గడుస్తున్నా తన గ్లామర్, డిగ్నిటీ, ప్లాటినం బాడీ లాంగ్వేజ్ ద్వారా ఫ్యాషన్ ప్రపంచంలో క్యాట్ ఐకానిక్ స్టాండర్డ్స్‌ను కంటిన్యూ చేస్తోంది. ఈ వోగ్ కవర్ పేజీలో కత్రిన ప్రదర్శించిన ఎలిగెన్స్, డివైన్ ప్రెజెన్స్ తన ప్రతిష్టను మరింత పెంచాయి.

ఈ కవర్ షూట్‌లో కత్రిన ఫ్యాషన్ సెన్స్ ప్రత్యేకంగా నిలుస్తుంది. రాయల్ వైట్ అండ్ సిల్వర్ ఎత్నిక్ వేర్‌కి ఆభరణాల ఎంపిక ఎంతో రీచ్‌గా ఉంది. ఎంపిక చేసుకున్న ఇయర్ రింగ్స్, సిల్వర్ గాజులు క్లాసిక్ స్టైల్ క పూర్తి రూపానిచ్చాయి. మినిమల్ మేకప్, నాచురల్ హెయిర్‌స్టైలింగ్ ద్వారా --అందం అనేది కష్టపడి సాధించేది మాత్రమే కాదు.. మనసులో నుంచి పొంగిపొర్లే సహజమైన ఆనందం-- అనే విషయాన్ని స్పష్టంగా చాటిచెప్పారు. గడిచిన కొద్దికాలంలో కత్రిన వ్యక్తిగత జీవితంలో విక్కీ కౌశల్‌తో వైవాహిక బంధం.. అలాగే తల్లిగా బాధ్యతల్లో వచ్చిన మార్పులు తనలో ఒక కొత్త పరిపక్వతను, మానసిక శాంతిని నింపాయి. -మామ్- అయ్యాక కత్రిన ముఖంలో ఒక ప్రత్యేకమైన ప్రశాంతత, పరిపూర్ణత స్పష్టంగా కనిపిస్తున్నాయి. తన వర్క్-లైఫ్ బ్యాలెన్స్‌ను పాటిస్తూనే.. కేవలం గ్లామరస్ రోల్స్ మాత్రమే కాకుండా తన ఆలోచనా విధానానికి తగ్గట్టుగా వైవిధ్యమైన పాత్రలను మాత్రమే ఎంచుకునే ధోరణి ని కొనసాగిస్తోంది. ప్రస్తుతం కత్రిన కేవలం నటనకే పరిమితం కాకుండా తన సొంత బ్యూటీ బ్రాండ్ -కేబ్యూటీ- బిజినెస్‌ను విస్తరించడంపైనా.. ఎంపిక చేసిన ప్రాజెక్ట్‌లపైనా దృష్టి పెట్టారు. -మెర్రీ క్రిస్మస్-, -టైగర్ 3- సినిమాలతో మెప్పించిన తర్వాత ఈ ఏడాది కంటెంట్ ఆధారిత చిత్రాల్లో నటించడానికి సిద్ధమవుతున్నారు. ఫర్హాన్ అఖ్తర్ కాంబినేషన్‌లో అనుకున్న భారీ ప్రాజెక్ట్‌తో పాటు పలు ఆసక్తికరమైన కథలు చర్చల దశలో ఉన్నాయి. మల్లీశ్వరిగా తెలుగు ప్రజల హృదయాలను గెలుచుకున్న కత్రిన.. ఏజ్ లెస్ బ్యూటీగా వెలుగొందుతోంది. మామ్ అయ్యాక రూపం మారిపోయిందని కొన్ని కామెంట్లు వినిపించినా.. తిరిగి కంబ్యాక్ ఎలా ఉంటుందో చూపిస్తోంది. ఫిట్నెస్ ఫ్రీక్ గా తన గ్లామర్ కించిత్ చెదరదని నిరూపిస్తోంది. ఎంతమంది కొత్త కథానాయికలు వచ్చినా.. తనదైన ప్రత్యేక శైలితో -దేవతాసుందరి-గా తన స్థానాన్ని కత్రిన ఎప్పటికీ చెక్కుచెదరకుండా కాపాడుకుంటోంది.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at H.NO: 38-4-216, MAHARANI STREET, MARRIPALEM, Visakhapatnam,Andhrapradesh-530018, Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, editorpenpower@gmail.com